

రబీకి నీరు లేనట్లే..!

తుంగభద్ర డ్యాం గేట్లు అమర్చేందుకు బోర్డు ఇంజనీర్లు సన్నాహాలు చేస్తున్నారు. డిసెంబరు ఆఖరులోగా క్రస్ట్ లెవల్ దిగువకు నీటిని తగ్గించి పనులు మొదలు పెట్టే అవకాశం ఉంది. సాగులో ఉన్న పంటల (స్టాండింగ్ క్రాప్)కు జనవరి 10 వరకు సాగునీరు ఇస్తామని టీబీపీ బోర్డు ఇంజనీర్లు తెలిపారు. ఇక రబీకి సాగునీరు ప్రశ్నార్థకమే అని ఇంజనీర్లు అంటున్నారు. ఎల్లెల్సీ కింద సాగులో ఉన్న 35 వేల ఎకరాల ఖరీఫ్ పంటలకు సాగునీటికి ఇబ్బందులు ఉండవు. జనవరి 10 తరువాత డ్యాం నుంచి నీటి సరఫరాను ఆపేస్తారు. తరువాత వేసవి తాగునీటి కోసం జిల్లా యంత్రాంగం ఇచ్చే ఇండెంట్ మేరకు అవసరాన్ని బట్టి నీరు విడుదల చేస్తారు. ఈ ఏడాది ఆయకట్టు రైతులు రబీ పంటను త్యాగం చేయక తప్పదని నిపుణులు పేర్కొంటున్నారు. నిర్లక్ష్యం చేయకుండా గడువులోగా క్రస్ట్‌గేట్ల పనులు పూర్తి చేయాలని రైతులు కోరుతున్నారు.

- సాగులో ఉన్న పంటలకు జనవరి 10 వరకు..
- ఎల్లెల్సీ కింద 35 వేల ఎకరాల్లో సాగు
- టీబీపీ డ్యాం గేట్లు అమర్చేందుకు సన్నాహాలు
- వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా ప్రణాళిక

కర్నూలు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో తుంగభద్ర దిగువ కాలువ (ఎల్లెల్సీ) కింద ఆలూరు, ఆదోని, మంత్రాలయం, ఎమ్మిగనూరు, కోడుమూరు నియోజకవర్గాల్లో ఖరీఫ్‌లో 43,519, రబీలో 1,07,615 ఎకరాలు కలిపి 1,51,134 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు, 195 గ్రామాలకు తాగునీరు అందించాల్సి ఉంది. కేడబ్ల్యూడీటీ అవార్డు మేరకు తుంగభద్ర డ్యాం నుంచి 24 టీఎంసీలు నికర జలాలు కేటాయించారు. 2025-26 నీటి సంవత్సరంలో 168 టీఎంసీలు లభ్యత ఉంటుందని అంచనా వేసి కేడబ్ల్యూడీటీ అవార్డు దమాషా ప్రకారం 19.019 టీఎంసీలు కేటాయించారు. ఖరీఫ్‌లో 43,519 ఎకరాలకు సాగునీరు ఇవ్వాల్సి ఉంటే.. ఐఏబీ తీర్మానం మేరకు 35 వేల ఎకరాల్లో రైతులు పత్తి, వరి, మిరప వంటి పంటలు సాగు చేస్తున్నారు. పత్తి, వరి పంటలు చివరి దశలో ఉన్నాయి. మిరప పంటలకు ఫిబ్రవరి ఆఖరి వరకు సాగునీరు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. రబీలో 1.07 లక్షల ఎకరాల ఆయకట్టు సాగునీరు ఇవ్వాల్సి ఉంది.



ఎల్లెల్సీ కాలువ కింద సాగులో ఉన్న పంట

గేట్లు అమర్చేందుకు సన్నాహాలు

తుంగభద్ర డ్యాం 19వ నంబరు గేట్ గతేడాది కొట్టుకుపోయిన విషయం తెలిసిందే. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) నియమించిన కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) మాజీ చైర్మన్ ఏకే బజాజ్ నేతృత్వంలో నిపుణుల కమిటీ డ్యాంను పరిశీలించింది. క్రస్ట్‌గేట్ల జీవిత కాలం 45 ఏళ్లు కాగా.. టీబీపీ డ్యాం గేట్లు ఏర్పాటు చేసి 70 ఏళ్లు కావడంతో జీవిత కాలం తీరిన 33 క్రస్ట్‌గేట్లను తొలగించి కొత్త గేట్లు ఏర్పాటు చేయాలని ఏకే బజాజ్ కమిటీ నివేదిక ఇచ్చింది. పరిశీలించిన టీబీబీ బోర్డు 33 గేట్లు మార్చేందుకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే గేట్ల తయారీ పనులు కూడా చేపట్టారు. డిసెంబరు ఆఖరు నుంచి గేట్లు అమర్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఫలితంగా డిసెంబరు 20వరకు మాత్రమే ఆయకట్టుకు సాగునీరు ఇస్తామని మొదట్లో నిర్ణయించారు. శుక్రవారం కర్ణాటక ప్రభుత్వం నిర్వహించిన ఐసీసీ సమావేశంలో సాగులో ఉన్న (స్టాండింగ్ క్రాప్) పంటలకు జనవరి 10 వరకు నీటి తడులు ఇవ్వాలని కోరడంతో అప్పటి వరకు సాగునీరు ఇస్తామని టీబీపీ బోర్డు ఎస్ఈ నారాయణనాయక్ 'ఆంధ్రజ్యోతి'కి వివరించారు. దీన్నిబట్టి రబీకి సాగునీరు ప్రశ్నార్థకమే అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాల్లో ఎల్లెల్సీ కింద 35 వేల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు. మిరప దిగుబడులు చేతికి రావాలంటే ఫిబ్రవరి ఆఖరు అయినా నీటిని ఇవ్వాలని కోరుతున్నారు.

జిల్లా వాటా జలాలు ఉన్నా..

జిల్లాలో ఎల్లెల్సీ, కేసీ నీటి వాటా మిగులు ఉన్నా, కాలం చెల్లిన టీబీ డ్యాం 33 క్రస్ట్‌గేట్ల స్థానంలో కొత్త గేట్లు అమర్చే పనులు చేపట్టడంతో రబీకి సాగునీరు అందని పరిస్థితి ఉంది. ఎల్లెల్సీ వాటా 24 టీఎంసీలకు గాను 19.019 టీఎంసీలు కేటాయించారు.

మిగతా 8వ పేజీలో

రబీ అవసరం 70.032 టీఎంసీలు.. మిగులు 40 టీఎంసీలే

తుంగభద్ర నదికి ఈ ఏడాది భారీ వరదలు వచ్చినా పూర్తిస్థాయిలో 212 టీఎంసీలు వినియోగించుకోలేని పరిస్థితి ఉంది. గతేడాది 19వ నంబరు గేటు కొట్టుకుపోవడం, నిపుణుల కమిటీ 33 గేట్లు మార్చాలని, డ్యాం భద్రత దృష్ట్యా 80 టీఎంసీలకు మించి నీరు నిల్వ చేయరాదని తేల్చి చెప్పింది. టీబీపీ బోర్డు వాటర్ రివ్యూ కమిటీ మొదట 157 టీఎంసీలు లభ్యత ఉంటుందని అంచనా వేసింది. ఈ తరువాత 168 టీఎంసీలు డ్యాంలో చేరిందని తుది అంచనా వేసి కేడబ్ల్యూడీటీ దమాషా మేరకు మూడు రాష్ట్రాలకు పంపిణీ చేశారు. అక్టోబరు ఆఖరు వరకు 88.910 టీఎంసీలు వినియోగించుకున్నారు. నవంబరు ఆఖరు వరకు 20.626 టీఎంసీలు, డిసెంబరు ఆఖరు వరకు మరో 18.455 టీఎంసీలు అవసరం ఉందని అంచనా వేశారు. ఈలెక్కన డిసెంబరు ఆఖరుకు 127.991 టీఎంసీలు వినియోగించుకునే అవకాశం ఉందని అంచనా వేశారు. ఆ సమయానికి డ్యాంలో 40.008 టీఎంసీలు మాత్రమే మిగులు నిల్వ ఉంటుంది. మూడు రాష్ట్రాల్లో రబీ సాగుకు 70.032 టీఎంసీలు అవసరం ఉంటే డ్యాంలో మిగులు నీరు 40.008 టీఎంసీలే. అంటే.. 30.024 టీఎంసీలు కొరత ఉంది. దీంతో రబీకి సాగునీరు ఇవ్వలేమని బోర్డు అధికారులు తేల్చేశారు.



ఎల్లెల్సీ కాలువ

మైనార్టీల సంక్షేమానికి కృషి

- ఇమామ్, మౌజన్ల వేతనాలకు రూ.90 కోట్లు
- ముస్లిం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ అహమ్మద్



చెక్కును విడుదల చేస్తున్న మౌలానా షేక్ ముస్తాక్ అహమ్మద్

ఆదోని, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఏపీ ముస్లిం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ముస్తాక్ అహమ్మద్ అన్నారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ముస్లిం మైనార్టీల సమావేశం టీడీపీ సీనియర్ నాయకుడు ఉమాపతినాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీలకు ఇచ్చిన వాగ్దానాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. రాష్ట్రంలో ఇమామ్, మౌజన్లకు 12నెలల గౌరవ వేతనాల కోసం రూ.90కోట్లు విడుదల చేస్తూ జీవో జారీ చేసిందన్నారు. అభివృద్ధి అంటేనే చంద్రబాబునాయుడు అని పేర్కొంటూ, ఆయన మైనార్టీల పక్షపాతి అని కొనియాడారు. ఉమ్మడి జిల్లాలోని ఇమామ్, మౌజన్ల గౌరవ వేతనానికి సంబంధించిన రూ.14.36 కోట్లు భారీ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఏపీ కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, హౌసింగ్ డైరెక్టర్ రామకృష్ణ, మండల అధ్యక్షుడు తిమ్మప్ప, శివప్ప, నాయకులు సాధికాబేగం, అప్సర్ బాషా, అల్తాఫ్‌ఉసేన్, హనువాలు బాషా, అరీఫ్, జాఫర్, బండి మాబాష, ఎగ్బాల్ పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్‌ను వినియోగించుకోండి

- 'కుడా' చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు



కర్నూలు న్యూసిటీ, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్, బీపీఎస్‌కు మూడు నెలల గడువు ఇచ్చిందని ప్రజలు సద్వినియోగించుకోవాలని 'కుడా' చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం కుడా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అప్రూవల్ చేసుకోకుండా నిర్మాణాలు చేపట్టిన వారికి రాష్ట్ర ప్రభుత్వం మరో మూడు నెలలు గడువు పొడిగించిందన్నారు. మంత్రాలయంలో కొందరు ఇంటి నిర్మాణం చేపట్టి పైభాగంలో గదులు నిర్మించి లాడ్జీలు నడుపుతున్నారని, అలాంటి వారు కూడా ఈఅవకాశాన్ని ఉపయోగించుకుని వెంటనే ప్రభుత్వానికి రుసుము చెల్లించి అప్రూవల్ తీసుకోవాలని సూచించారు. అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే వాటిని కూల్చివేస్తామని హెచ్చరించారు.

బాలల హక్కులను పరిరక్షించాలి

జిల్లా ప్రధాన న్యాయాధికారి కబర్ధి



మాట్లాడుతున్న కబర్ధి

కర్నూలు లీగల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): బాలల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కర్నూలు జిల్లా ప్రధాన న్యాయాధికారి జి.కబర్ధి అన్నారు. స్థానిక బి.క్యాంపులోని బాలుర పరిశీలన గృహంలో జరిగిన బాలల దిన వేడుకలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా కబర్ధి మాట్లాడుతూ తెలిసీ తెలియని వయసులో బాలలు చేసిన తప్పులను సరిదిద్దాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. బాలలు కూడా తమ బాధ్యతలను, హక్కులను తెలుసుకోవాల్సిన అవసరం కూడా ఉందన్నారు. సందర్భంగా ఆయన బాలలకు సంబంధించిన చట్టాలను ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకటశేషాద్రి, జువైనల్ జస్టిస్ బోర్డు న్యాయాధికారి అపర్ణ, న్యాయవాదులు బద్దెల లక్ష్మీనారాయణ, బోర్డు సభ్యులు సునీతా, మాధవి, పరిశీలన గృహం సూపరింటెండెంట్ హుసేన్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరం ప్రారంభం

స్థానిక ప్రభుత్వ బీసీ, ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి కర్నూలు జిల్లా ప్రధాన న్యాయాధికారి జి.కబర్ధి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.కే. స్వాతి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. బాలలకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజక్టు డైరెక్టర్ విజయ, డీసీపీవో శారద, డా.రాయపాటి శ్రీనివాసులు పాల్గొన్నారు.

శివనామ స్మరణతో మార్మోగిన శ్రీగిరి

- శ్రీశైలానికి పోటెత్తిన భక్తులు
- భక్తిశ్రద్ధలతో కోటి దీపోత్సవం



కోటి దీపోత్సవంలో పాల్గొన్న భక్తులు

శ్రీశైలం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): శివనామ స్మరణతో శ్రీగిరి క్షేత్రం మార్మోగింది. శుక్రవారం శ్రీగిరి పర్వతంపై ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. భక్తులు పోటెత్తారు. భక్తి శ్రద్ధలతో కోటి దీపోత్సవం నిర్వహించారు. కోటిదీపోత్సవ విశేషంపై మాడుగుల నాగఫణిశర్మ వివరించిన ప్రవచనాలతో భక్తులు తన్మయత్వమై తరించారు. గంగాధర మండపం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కైలాసగిరి వేదికపై స్వామిఅమ్మవార్లకు ఈవో శ్రీనివాసరావు, చైర్మన్ రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో అర్చక, వేదపండితులు పూజా కార్యక్రమాలు నిర్వహించి దశవిధ హారతులు నివేదించారు. ప్రముఖ ప్రవచకులు దీవి హయగ్రీవాచార్యుల పర్యవేక్షణలో జ్ఞానం, వెలుగు, ఉత్సాహం, శాంతి, ఆనందానికి ప్రతీకగా ఉండే దీపాలను మహిళలచే వెలిగించి కోటిదీప నివేదన చేశారు. సుమారు 2000మందికి పైగా కోటి దీపోత్సవంలో పాల్గొని దీపాలు వెలిగించారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ అధికారులు, సిబ్బంది, శివసేవకులు, తెదేపా నాయకులు భక్తులు పాల్గొన్నారు.

భ్రామరికి ఊయల సేవ

శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామిఅమ్మవార్లకు శుక్రవారం ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా జరిపించారు. ఉదయం గ్రామదేవత అంకాలమ్మ వారికి అభిషేకాలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు ఇచ్చారు. సాయంత్రం లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ మహాగణపతిపూజకు సంకల్పాన్ని పఠించారు. ప్రాకార మండపంలో అమ్మవారికి ప్రీతికరమైన ప్రత్యేక పూలతో అలంకరించిన ఊయలలో స్వామి అమ్మవార్లను ఆశీనులను చేసి పూజలను వైభవంగా నిర్వహించారు. ఊయలసేవలో లలితా సహస్రనామాలు పఠించారు. భక్తులకు దర్శనాలు కల్పించినట్లు ఈవో తెలిపారు.

సీమ ప్రాజెక్టులపై నిర్లక్ష్యం వీడాలి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య



మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య

కర్నూలు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): రాయలసీమ ప్రాజెక్టులపై నిర్లక్ష్యం వీడాలని, అసంపూర్తిగా ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పనులు మొదలు పెట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. కర్నూలు నగరంలో శుక్రవారం జరిగిన జిల్లా సీపీఐ సమితి సమావేశానికి హాజరయ్యారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాయలసీమ వెనుకబాటుకు పాలకుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. ప్లంజ్ పూల్ వల్ల శ్రీశైలం ప్రాజెక్టుకు ప్రమాదం పొంచి ఉందని పలు నిపుణుల కమిటీలు హెచ్చరించినా శాశ్వత మరమ్మతులు చేపట్టడం లేదన్నారు. గోరుకల్లు రిజర్వాయర్ ఆనకట్టకు శాశ్వత మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక చిత్తూరు జిల్లా కుప్పం ప్రాంతానికి కృష్ణా జలాలు తీసుకువెళ్లాలని రూ.3,500 కోట్లతో హంద్రీ-నీవా ప్రధాన కాలువను విస్తరించారన్నారు. అదే చిత్తశుద్ధితో రూ.210 కోట్లు ఖర్చు పెడితే పత్తికొండ రిజర్వాయర్ కుడి, ఎడమ కాలువల కింద అదనంగా 45 వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చే అవకాశం ఉందని, అయితే ఆ పనులు ఎందుకు చేపట్టడం లేదని ప్రశ్నించారు. కేసీ కాలువ పరిధిలో అలగనూరు జలాశయం కుంగిపోయి ఏళ్లు గడుస్తున్నా మరమ్మతులు చేపట్టకపోవడం దారుణమన్నారు. జిల్లాలోని వేదవతి, ఆర్డీఎస్ కుడి కాలువ, కడప జిల్లాలో గాలేరు నగరిలో భాగంగా చేపట్టిన సర్వరాయసాగర్, వామికొండ జలాశయాలు, కాలువల పనులు తక్షణం చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లాలో కూడా ఇలాంటి పరిస్థితే ఉందన్నారు. తుంగభద్ర నదిపై గుండ్రేవుల జలాశయం నిర్మించాలనే డిమాండ్ ఎన్నో ఏళ్లుగా ఉందని, గత టీడీపీ ప్రభుత్వంలో నిధులు మంజూరు చేస్తే వైసీపీ ప్రభుత్వం వచ్చాక పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా అదే నిర్లక్ష్యంతో వదిలేసిందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో చర్చలు జరిపి వెంటనే గుండ్రేవుల జలాశయం పనులు చేపట్టాలన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి ఐదేళ్లు అవుతోందని, ఆనాడు ప్రతిపక్ష నేతగా చంద్రబాబు కూడా సందర్శించారని గుర్తు చేశారు. అయితే ఇప్పటి వరకు పనులు చేపట్టలేదన్నారు. రూ.800 కోట్లు అవసరమని ప్రతిపాదనలు పంపినా కూటమి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. దీనిపై సీఎం చంద్రబాబుకు లేఖ కూడా రాశానని చెప్పారు. శ్రీశైలం ఎగువన కృష్ణా నదిపై సిద్ధేశ్వరం అలుగు నిర్మాణం చేపట్టాలన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు రామాంజనేయులు, కార్యవర్గ సభ్యుడు రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి గిడ్డయ్య పాల్గొన్నారు.

గ్రంథాలయాలు జ్ఞాన భాండాగారాలు

- జేసీ నూరుల్ ఖమర్
- జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఆరంభం

కర్నూలు కల్చరల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): గ్రంథాలయాలు జ్ఞాన భాండాగారాలు అని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ఆరంభమయ్యాయి. ఈఉత్సవాలకు ముఖ్యఅతిథులుగా జేసీతో పాటు విద్యాసంస్థల అధినేత డాక్టర్ కేవీ సుబ్బారెడ్డి హాజరయ్యారు. జేసీ తొలుత జాతీయ పతకాన్ని ఆవిష్కరించి, భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఆవరణలోని గ్రంథాలయ పితామహుడు గాడిచర్ల హరిసర్వోత్తమరావు విగ్రహానికి, గ్రంథాలయ ఉద్యమానికి కృషిచేసిన మహనీయుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యార్థుల ర్యాలీని జేసీ నూరుల్ ఖమర్, డాక్టర్ కేవీ సుబ్బారెడ్డి ప్రారంభించారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన సభలో డాక్టర్ కేవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశలో గ్రంథాలయాలు ప్రముఖ పాత్ర పోషిస్తాయన్నారు. పోటీ పరీక్షలు రాసే అభ్యర్థులకు కల్పించిన ఏర్పాట్లను ఆయన అభినందించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు కల్కూర, కేజీ గంగాధర్ రెడ్డి, సిల్వర్ జూబ్లీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ నాగరాజు, గ్రంథాలయ సంస్థ ఇన్‌ఛార్జి కార్యదర్శి పెద్దక్క, లైబ్రేరియన్లు గోవిందరెడ్డి, బాషా, సేవా సంస్థల ప్రతినిధులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, గ్రంథాలయ పర్యవేక్షకుడు మక్బుల్ బమాషా, నసీమాబీ, రేణుక, ఈశ్వరమ్మ, నాగ భాస్కర్, ఉమ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న బాలల నృత్య ప్రదర్శనలు

జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన బాలల దినోత్సవంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వీరికి వివిధ రకాల క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రభుత్వ శారద సంగీత, నృత్య కళాశాల, మాంటిస్సోరి విద్యాలయం విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న జేసీ

పరస్పర సహకారంతోనే అభివృద్ధి

- సహకార శాఖ అధికారి వెంకటకృష్ణ

కర్నూలు అగ్రికల్చర్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రజల మధ్య పరస్పర సహకారం ఉంటేనే సమాజంలో అభివృద్ధి చెందుతుందని జిల్లా సహకార శాఖ అధికారి వెంకటకృష్ణ అన్నారు. శుక్రవారం 72వ అఖిల భారత సహకార వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జరగబోయే వారోత్సవాలను జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రాంగణంలో జాతీయ పతకాన్ని డీసీవో ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ పరస్పర సహకారంతోనే ఏ రంగమైనా అభివృద్ధి చెందుతుందని డ్వాక్రా సంఘాలు, రైతుల సంఘాలు నిరూపించాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ సిబ్బంది, బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణాధికారి రామాంజనేయులు, బ్యాంకు డీజీఎంలు నాగిరెడ్డి, సునీల్ కుమార్, ఉమామహేశ్వరరెడ్డి, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ త్రినాథ్ రెడ్డి, జిల్లా సహకార ఆడిట్ అధికారి చెన్నమ్మ పాల్గొన్నారు.

తేమ శాతం సడలించాలని సీసీఐకి విజ్ఞప్తి

కర్నూలు అగ్రికల్చర్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): పత్తిలో తేమ శాతం 8 నుంచి 12 శాతం మధ్య ఉండాలనే నిబంధనను సడలించాలని సీసీఐకి విజ్ఞప్తి చేసినట్లు మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారి నారాయణమూర్తి తెలిపారు. అధిక వర్షాలు, తుఫాన్ కారణంగా పత్తిలో తేమ శాతం 12 శాతం కంటే ఎక్కువగా ఉందని, దీని వల్ల రైతులు సీసీఐ సంస్థ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో పత్తిని అమ్ముకోలేని పరిస్థితి ఎదుర్కొంటున్నారని ఆయన శుక్రవారం తెలిపారు. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఇటీవల కర్నూలు వచ్చినప్పుడు పత్తిలో తేమ శాతంపై సడలింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశామన్నారు.

అరటి రైతు కుదేలు

- ధర పతనంతో లబోదిబోమంటున్న అన్నదాత
- గత ఏడాది టన్ను రూ.20 వేలు.. ప్రస్తుతం రూ.2 వేలు మాత్రమే

6

విద్యుత్ ఉద్యోగుల బదిలీల్లో అవకతవకలు

7



వ్యర్థాల హంద్రీ

నగరంలోని హంద్రీ.. వ్యర్థాల నిలయంగా మారింది. ఇటీవల మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలో భారీ వర్షాలు కురిశాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వరదతో హంద్రీ పొంగి ప్రవహించింది. దేవనగర్ సమీపంలో చెత్తా చెదారం, దుస్తులు, ప్లాస్టిక్ వ్యర్థాలు నీటిలో కొట్టుకొని వచ్చి మేట వేశాయి. కొన్ని ఇలా కంప చెట్లకు అతుక్కుపోయాయి.

ఫొటోలు: స్టాఫ్ ఫొటోగ్రాఫర్



'శ్రీబాగ్'పై తాడోపేడో తేల్చుకుందాం

- రేపు కర్నూలులో జరిగే బహిరంగ సభకు తరలిరావాలి
- రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షుడు కుంచం వెంకటసుబ్బారెడ్డి



చాగలమర్రిలో మాట్లాడుతున్న కుంచం వెంకటసుబ్బారెడ్డి

చాగలమర్రి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): శ్రీబాగ్ ఒప్పందంపై తాడోపేడో తేల్చుకోవడానికి సమయం ఆసన్నమైందని రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షుడు కుంచం వెంకటసుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం చాగలమర్రి గ్రామంలోని టోల్‌ప్లాజా వద్ద విలేకరులతో మాట్లాడారు. రాయలసీమకు జరిగిన అన్యాయంపై కలిసి పోరాడుదామని పిలుపునిచ్చారు. కర్నూలులోని అంబేడ్కర్ భవన్‌లో ఆదివారం జరిగే రాయలసీమ రాష్ట్ర సమితి సమావేశానికి 12జిల్లాలు కలిపి ప్రత్యేక రాయలసీమ ఏర్పాటు సాధనకోసం రాయలసీమ అన్నిపార్టీ నాయకులు తరలి రావాలన్నారు. రాయలసీమను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటుచేయాలని, లేదంటే కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాయలసీమ పాలకులు ప్రధాని మోదీపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. కోస్తాంధ్ర, తెలంగాణ కంటే రాయలసీమ ప్రాంతం చాలా వెనుకబడి ఉందని, రాష్ట్ర విభజన కోసం వేసిన శ్రీకృష్ణ కమిటీ కూడా ఈవిషయాన్ని స్పష్టం చేసిందన్నారు. రాయలసీమ ఏర్పాటు సాధనకు పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సాధన సమితి సభ్యులు పాల్గొన్నారు.

సింగపూర్‌కు తెలుగు పండిట్ లక్ష్మయ్య



చాగలమర్రి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): సింగపూర్‌లో అమలు చేస్తున్న అధునాతన విద్యావిధానంపై అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుల బృందాన్ని ఎంపిక చేసింది. ఇందులో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్వీకరించిన చాగలమర్రి బాలికోన్నత పాఠశాల తెలుగు పండిట్ విడమకంటి లక్ష్మయ్యకు అవకాశం దక్కింది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 27న సింగపూర్‌కు వెళ్లనున్నారు. డిసెంబరు 2వరకు అక్కడ పర్యటించి బోధన విధానాలను పరిశీలిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో నమ్మకంతో తనను ఎంపిక చేసి సింగపూర్ పర్యటనకు పంపుతోందని, దీని ద్వారా మరింత బాధ్యత పెరిగిందని లక్ష్మయ్య అన్నారు.

మహిళల ఆర్థిక స్థితి మెరుగుపర్చడమే లక్ష్యం

- మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటదాసు



మాట్లాడుతున్న మెప్మా పీడీ వెంకటదాసు

ఆళ్లగడ్డ, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): పట్టణ స్థాయిలో మహిళల ఆర్థిక స్థితి మెరుగు పర్చడమే మెప్మా లక్ష్యమని ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటదాసు తెలిపారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ విభాగంలో ఓబీ, ఆర్పీలతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈసమావేశానికి పీడీ ముఖ్యఅతిథిగా మాట్లాడారు. మహిళల సాధికారతను బలోపేతం చేస్తామన్నారు. ప్రతి రిసోర్స్ పర్సన్ తమ పరిధిలోని ఎస్‌హెచ్‌జీలతో నిరంతరం ఫీల్డ్ విజిట్స్ నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమం లో టీఎంసీ సుజాత, సీవో శిరీష పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

- సెట్కూరు సీఈవో వేణుగోపాల్



మాట్లాడుతున్న సెట్కూరు సీఈవో వేణుగోపాల్

ఆలూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సెట్కూరు సీఈవో డా.వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం జిల్లా యువజన సంక్షేమ శాఖ, సెట్కూరు ఆధ్వర్యంలో ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మత్తు పదార్థాలు వ్యసనం-పర్యవసనాలు, సైబర్ క్రైమ్ అనే అంశాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. డ్రగ్స్‌తో మనదేశంలో ప్రతి సంవత్సరం దాదాపు 1.4లక్షల మంది మరణిస్తున్నారన్నారు. మన సమాజం ఎదు ర్కొంటున్న కీలక సమస్యల్లో డ్రగ్స్ వాడకం ఒకటన్నారు. పెరుగుతున్న ఆధునిక జీవనశైలి, ఒత్తిడితో చాలామంది యువత డ్రగ్స్ వాడకానికి బానిసలవుతున్నారన్నారు. ఎక్సైజ్ సీఐ లలితదేవి మాట్లాడుతూ మత్తు పదార్థాలు జీవితాలు నాశనం చేస్తాయని, డ్రగ్స్ వినియోగించినా లేదా డ్రగ్స్ సరఫరా చేస్తూ దొరికినా కఠినశిక్షలు పడతాయ న్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమాదేవి, అధ్యాపకులు శశికుమార్, పాండురంగ, సెట్కూరు సిబ్బంది శ్రీకళానిదీష్ పాల్గొన్నారు.

పాఠశాలల పరిశీలన

క్రిష్ణగిరి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలో క్రిష్ణగిరి, కంబాలపాడులో ఉన్న పాఠశాలలను అసిస్టెంట్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ అధికారి గోవింద నాయక్ శుక్రవారం పరిశీలించారు. వచ్చే సంవత్సరం మార్చిలో జరగనున్న పదో తరగతి పరీక్షల కోసం పాఠశాలలో వసతులు, సౌకర్యాల పై ఆరా తీశారు. ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడుతూ వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా వంద రోజుల ప్రణాళిక వేసుకోవాలని అన్నారు. డిసెంబరు 10లోపు సిలబస్ పూర్తిచేసి రీవిజన్ టెస్టులకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడుతూ విద్య దశలో పదో తరగతి కీలకమైనదని బాగా చదువుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పుట్టిన ఊరికి పేరుతేవాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శేఖర్, వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ పీఎంఎస్ ఖాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అరటి రైతు కుదేలు

- ధర పతనంతో లబోదిబోమంటున్న అన్నదాత
- గత ఏడాది టన్ను రూ.20 వేలు.. ప్రస్తుతం రూ.2 వేలు మాత్రమే
- తోటలను దున్నేస్తున్న రైతులు



చిన్నవంగలిలో అరటి తోటను దున్నేస్తున్న రైతు

చాగలమర్రి/ప్యాపిలి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): అరటికి ధర లేక రైతులు కుదేలయ్యారు. పెట్టుబడి కూడా రాక తీవ్రంగా నష్టపోతున్నారు. చాగలమర్రి మండలంలోని చిన్నవంగలి గ్రామంలో కొందరు రైతులు ఆశలు వదులుకొని అరటి తోటలను శుక్రవారం తొలగించారు. ఎకరాకు రూ.లక్ష దాక వ్యయం చేశామని, ధర లేక అరటి గెలలు కొనుగోలు చేసేందుకు వ్యాపారులు ముందుకు రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గురునాథ్‌రెడ్డి 8 ఎకరాలు, నరేంద్రారెడ్డి 4, రాజశేఖర్‌రెడ్డి 2, లక్ష్మీనారాయణరెడ్డి 3, సంజీవరెడ్డి 4, చంద్ర ఓబుళరెడ్డి 3, సుబ్బారెడ్డి 3 ఎకరాలు, మరో 10 మంది రైతులు అరటి తోటలను తొలగించి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేందుకు సిద్ధమయ్యారు. కొందరు రైతులు అరటి తోటలను వదిలేశారు. గత ఏడాది టన్ను రూ.20 వేలు పలకడంతో ఈ ఏడాది 200 ఎకరాల దాక అదనంగా సాగు చేశామని, అరటి గెలలు వచ్చేసరికి టన్ను రూ.2 వేలకు పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడులు కూడా రావని, దీంతో అరటి తోటలను తొలగిస్తున్నట్లు తెలిపారు. అధిక వర్షాలు, వైరస్ వల్ల తోటలు దెబ్బతిన్నాయి. ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

ప్యాపిలి మండలంలో..

ప్యాపిలి మండలంలో దాదాపు 2వేల ఎకరాల్లో అరటిని సాగు చేశారు. చంద్రపల్లి, వెంకటకొండాపురం, గుడిపాడు, హుసేనాపురం, పీఆర్‌పల్లి, నల్లమేకలపల్లి, బోయవాండ్లపల్లి, రాచవాండ్లపల్లి తదితర గ్రామాల్లో రైతులు అరటి సాగు చేశారు. ఎకరాకు రూ.1.2 లక్షలు పెట్టుబడి పెట్టారు. ఏటా మాదిరే ఈ సారి కూడా పంట దిగుబడులు ఆశాజనకంగా వచ్చాయి. దీంతో పంట కోసం చేసిన అప్పులు తీరుతాయని రైతులు సంబరపడ్డారు. అయితే మార్కెట్‌లో పతనమైన ధరలు అరటి రైతును కుంగదీస్తున్నాయి. టన్ను అరటి ధర రూ.2వేలకు మించి పలడకడం లేదు. దీంతో ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. నెల రోజుల క్రిందట టన్ను రూ.2వేలకు అడిగిన వ్యాపారులు ప్రస్తుతం అదే రేటుకు ఇస్తామన్నా ముందుకు రావటం లేదు. దీంతో రైతులు కంటికి కునుకు లేకుండా సాగు చేసిన పంటను తోటల్లోనే వదిలేశారు. దీంతో కాయలు తోటల్లేనే మాగుతున్నాయి. వెంకటకొండాపురం రైతు సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఐదెకరాల్లో అరటి సాగు కోసం రూ.6లక్షలు పెట్టుబడులు పెట్టానని చెప్పారు. దిగుబడులు కూడా బాగా వచ్చాయని, అయితే టన్ను రూ.2వేలకు ఇస్తామన్నా వ్యాపారులు కొనడానికి ముందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గుడిపాడు రైతు సుధాకర్‌గుప్తా మాట్లాడుతూ 6 ఎకరాల్లో అరటి సాగుకోసం రూ.7లక్షలు పెట్టుబడులు పెట్టానని చెప్పారు. దాదాపు 60 టన్నుల దిగుబడులు వచ్చాయని చెప్పారు. టన్ను రూ.2 వేల ప్రకారం విక్రయించానని, కేవలం లక్ష రూపాయలు చేతికి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.



వెంకటకొండాపురంలో తోటలోనే మాగిన కాయలు

శ్రీశైలంలో ఘనంగా వన భోజనాలు

- పాల్గొన్న ఈవో, ట్రస్ట్ బోర్డు చైర్మన్, అధికారులు

శ్రీశైలం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): శ్రీశైల దేవస్థానం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మధ్యాహ్నం క్షేత్రానికి ఈశాన్య భాగాన ఉన్న రుద్రాపార్క్‌లో ఏర్పాటుచేసిన వనభోజనానికి ఈవో శ్రీనివాసరావు, చైర్మన్ రమేష్ నాయుడు, పాలక మండలి సభ్యులు, ఈఈలు, ఏఈవోలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో సంప్రదాయాన్ని అనుసరించి ముందుగా దేవతా వృక్షమైన ఉసిరి చెట్టుకు పూజలు జరిపించారు. ఈవో మాట్లాడుతూ ఆలయ సంప్రదాయాలపై అవగాహన కల్పించడంతో పాటు అందరూ ఒక వేదికపై కలిసి ఆత్మీయంగా పలకరిం చుకుంటూ కుటుంబ సభ్యులతో ఆహ్లాదంగా గడపడానికి వన సమరాధన కార్యక్రమం నిర్వహించామన్నారు. కార్తీక మాసం శ్రీశైల మహాక్షేత్రంలో వనభోజనాలు చేయడంతో ఐక్యతను చాటి చెప్పడంతో పాటు విశేష ఫలితాలు లభిస్తాయని ట్రస్టు బోర్డు చైర్మన్ రమేష్ నాయుడు అన్నారు.



ఉసిరి చెట్టుకు పూజలు చేస్తున్న అర్చకులు



వనభోజనాల్లో పాల్గొన్న చైర్మన్, ఈవో

విధుల్లో ఇంత నిర్లక్ష్యమా...!

- సచివాలయ ఉద్యోగులపై జడ్పీ సీఈవో నాసరరెడ్డి ఆగ్రహం
- గ్రామ సచివాలయాల తనిఖీ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కోసిగి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): రెండు రోజుల నుంచి 'ఆంధ్రజ్యోతి'లో గ్రామ సచివాలయాల ఉద్యోగుల తీరుపై వస్తున్న వార్తల నేపథ్యంలో శుక్రవారం కోసిగి మండలం దుద్ది గ్రామ సచివాలయాన్ని జడ్పీ సీఈవో నాసరరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి ఉద్యోగుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తనిఖీ సమయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ మాత్రమే సచివాలయంలో ఉండగా.. మిగతా నలుగురు సిబ్బంది ఆన్‌లైన్‌లో హాజరు వేసి తమ సచివాలయాల పరిధిలోని హాజరు పట్టికలో హాజరు వేయకుండా, మూమెంటు రిజిస్టర్‌లో నమోదు చేయకుండా నిర్లక్ష్యంగా వహించారు. ఆగ్రహించిన సీఈవో ఆ నలుగురు సిబ్బందికి నోటీసులు జారీ చేశారు. ఫీల్డ్ విజిట్ పేరుతో కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో లేకుండా నిర్లక్ష్యం వహిస్తున్న ఉద్యోగులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఆంధ్రజ్యోతి కథనంతో గ్రామ సచివాలయాలను తనిఖీ చేసినట్లు తెలిపారు. కోసిగి మండలంలోని గ్రామ సచివాలయ ఉద్యోగులపై కలెక్టర్ డా. సిరి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరించాలని ఆయన తెలిపారు. ఈయన వెంట ఎంపీడీవో మహ్మద్ బాషా, డిప్యూటీ ఎంపీడీవో ఈశ్వరయ్య స్వామి తదితరులు ఉన్నారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ

మండలంలోని సాతనూరు గ్రామ పంచాయతీలో సర్పంచ్ రూ.60 లక్షల మేర అవినీతికి పాల్పడినట్లు గ్రామానికి చెందిన వెంకటేశ్‌తో పాటు 50 మంది గ్రామస్థులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం సాతనూరు గ్రామ పంచాయతీలో సర్పంచ్ నిధుల దుర్వినియోగంపై గతంలో పని చేసిన పంచాయతీ కార్యదర్శులతో కలిసి జడ్పీ సీఈవో నాసరరెడ్డి విచారణ చేపట్టారు. కోసిగి ఎంపీడీవో మహ్మద్ బాషా, డిప్యూటీ ఎంపీడీవో ఈశ్వరయ్యస్వామి ఆధ్వర్యంలో సాతనూరు పంచాయతీలో ఎంబుక్ రికార్డులను పరిశీలించి జరిగిన నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా నాసరరెడ్డి మాట్లాడుతూ మూడు రోజుల్లో గ్రామ సర్పంచ్ పనులకు చేపట్టిన ఖర్చులు, ప్రభుత్వం నుంచి వచ్చిన నిధుల వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. అంతకుముందు మండల పరిషత్ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు.



రికార్డులు తనిఖీ చేస్తున్న సీఈవో నాసరరెడ్డి

మందుబాబులకు వినూత్న శిక్ష

ఆళ్లగడ్డ, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో బహిరంగంగా మద్యం తాగిన వారికి ఆళ్లగడ్డ కోర్టు శుక్రవారం వినూత్న శిక్ష విధించింది. ఇటీవల బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతూ 13 మంది పోలీసులకు పట్టుబడ్డారు. వీరిని శుక్రవారం కోర్టులో హాజరు పరిచారు. 'బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరం' అని ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అహగాహన కల్పించాలని ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ తేజ భాస్కర్ తీర్పు ఇచ్చారు. ఈ మేరకు మందుబాబులు కానిస్టేబుల్ రఫీ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ప్లకార్డులతో ర్యాలీ చేశారు.



ఆళ్లగడ్డలో నాలుగు రోడ్ల కూడలిలో ర్యాలీ నిర్వహిస్తున్న మందుబాబులు

మంచాలమ్మకు బంగారు పాదుకలు



మంచాలమ్మకు బంగారు పాదుకలను పీఠాధిపతికి అందజేస్తున్న దాతలు సోమనాథ్ గౌడు, కావ్య దంపతులు

మంత్రాలయం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): రాఘవేంద్రస్వామి మఠంలో వెలసిన గ్రామ దేవత మంచాలమ్మకు మంత్రాలయానికి చెందిన సోమనాథ్‌గౌడు, కావ్య దంపతులు రూ.1.80లక్షల విలువచేసే రెండు బంగారు పాదుకలను విరాళంగా ఇచ్చినట్లు మఠం మేనేజర్లు ఎస్కే శ్రీనివాసరావు, సురేష్ కోణాపూర్ తెలిపారు. శుక్రవారం వారు రాఘవేంద్ర స్వామిని దర్శించుకొని బంగారు పాదుకలను పీఠాధిపతికి అందచేశారు. విరాళం ఇచ్చిన దాత కుటుంబానికి పీఠాధిపతి సుబుదేంద్రతీర్థులు రాఘవేంద్రస్వామి జ్ఞాపిక, శేషవస్త్రం, ఫల, పుష్ప, మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ అనంతపురాణిక్, తంబిస్వామి, నరసింహ దేశాయ్, శ్రీపాద ఆచార్, రామయ్య, పరమేష్ గౌడు తదితరులు పాల్గొన్నారు.

వైద్యసేవల బలోపేతానికి కృషి

- నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి



సమావేశంలో పాల్గొన్న ఎంపీ శబరి

నంద్యాల రూరల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): సామాన్యులకు ఆధునిక వైద్యసేవల బలోపేతం కోసం కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. శుక్రవారం ఢిల్లీని పార్లమెంట్ హౌస్‌లో ఆరోగ్యం, కుటుంబం, సంక్షేమ కమిటీ ఆధ్వర్యంలో దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి, నివారణ, నిర్ధారణ, చికిత్స నిర్వహణ అనే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశంలో సీకేడీ వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన మరింత బలోపేతం కావాలన్నారు.

క్యాజువాల్టీలో వైద్యులు అందుబాటులో లేకపోతే చర్యలు

- కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు



వైద్యసేవలను పరిశీలిస్తున్న సూపరింటెండెంట్

కర్నూలు హాస్పిటల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): అత్యవసర విభాగమైన క్యాజువాల్టీ డ్యూటీలో ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు డీఏపీ, ఫిజీషియన్, డీఏఎస్ సర్జన్, డీవే ఆర్థోసర్జన్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, లేకపోతే చర్యలు తప్పవని కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు హెచ్చరించారు. శుక్రవారం ఉదయం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి క్యాజువాల్టీలో ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఆకస్మికంగా తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహించాలని సీఎస్ఆర్ఎంవో, ఆర్ఎంవోలకు ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది ప్రతి రోజు ఎఫ్ఆర్ఎస్ హాజరు వేయాలని, సమయపాలన పాటించని వారిపై తక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. తనిఖీలో ఆర్ఎంవో డా.టీసీహెచ్ వెంకటరమణ, డిప్యూటీ సీఎస్ఆర్ఎంవో డా.పద్మజ, ఎమర్జెన్సీ మెడిసిన్ అసిస్టెంట్ ప్రొ.డా.సుబ్రహ్మణ్యం, సీఎంవో డా.ఫయాజ్ పాల్గొన్నారు.

సాగు నీరు విడుదలయ్యేలా చూస్తా

● ఇరిగేషన్ ఎస్ఈ



జిల్లా ఇరిగేషన్ ఎస్ఈకి వినతి పత్రం అందజేస్తున్న జీడీపీ సాగునీటి సంఘం సభ్యులు

గోనెగండ్ల, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): గాజులదిన్నె ప్రాజెక్టు కింద రబీలో సాగు చేసుకుంటున్న ఎమ్మిగనూరు, కోడుమూరు, పత్తికొండ ప్రాంతాల ఆయకట్టు రైతులకు 21వ తేదీ నుంచి సాగు నీరు విడుదల అయ్యేలా కలెక్టర్‌తో మాట్లాడుతానని ఇరిగేషన్ ఎస్ఈ బాలచంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం గాజులదిన్నె ప్రాజెక్టు సాగునీటి సంఘం అధ్యక్షుడు, సభ్యులు కర్నూలు జలవనరుల కార్యాలయంలో ఎస్ఈని కలిశారు. జీడీపీ సాగునీటి సంఘం సభ్యులు చేసుకున్న తీర్మాన పత్రం ఎస్ఈకి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ ఈ నెల 21 నుంచి ఆయకట్టు రైతులకు రబీ సాగుకు నీరు విడుదల అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీడీపీ సాగునీటి సంఘం అధ్యక్షుడు మల్లికార్జున గౌడ్, మద్దయ్య, కౌలుట్ల, పురుషోత్తం రెడ్డి, లింగన్న పాల్గొన్నారు.

రబీసాగుకు సిద్ధమవుతున్న జీడీపీ రైతులు:
జిల్లా ఇరిగేషన్ ఎస్ఈ బాలచంద్రరెడ్డి సానుకూలంగా స్పందించడంతో జీడీపీ ఆయకట్టు రైతులు సాగుకు సిద్ధమవుతున్నారు. ఖరీఫ్ సాగు చేసిన పంటలు అలాగే పొలంలో ఉండటంతో కొందరు వాటి తొలగించి రబీ సాగుకు సిద్ధం చేసుకుంటున్నారు. జీడీపీ కింద ఎమ్మిగనూరు, కోడుమూరు, పత్తికొండ, డోన్ ప్రాంతాలలో 24,500 ఎకరాలు సాగు కావాల్సి ఉండగా ఈ ఏడాది దాదాపు 12,500 ఎకరాల నుంచి 13,000 ఎకరాల వరకు సాగు కావచ్చునని సాగునీటి సంఘం సభ్యులు అంటున్నారు.

ఉపాధ్యాయుడిపై కేసు నమోదు

పగిడ్యాల, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): అదనపు కట్నం కోసం భార్య వేధించడం, రెండో పెళ్లి చేసుకున్న ఉపాధ్యాయుడిపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ముచ్చుమర్రి పోలీసుస్టేషన్ ఏఎస్ఐ శేషయ్య తెలిపారు. వివరాలు.. మండలంలోని నెహ్రూనగర్‌కు చెందిన నాగశేషులు నందికొట్కూరులోని కోటా హైస్కూల్‌లో తెలుగు టీచర్‌గా పనిచేస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన అక్క కుమార్తె శారద మల్లమ్మను ఇచ్చి 15ఏళ్ల కిందట వివాహం జరిపించారు. ఆమె జూపాడుబంగ్లా మండలంలోని పారుమంచాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తుంది. కొంతకాలంగా నాగశేషులు అదనపు కట్నం కోసం భార్యను వేధించడంతో గ్రామ పెద్దల వద్ద పంచాయితీ పెట్టారు. అయినా అతడిలో ఎలాంటి మార్పు రాలేదు. రెండో పెళ్లి చేసుకొని భార్యను ఇంటి నుంచి గెంటివేశాడు. దీంతో ఆమె ముచ్చుమర్రి పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించగా బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు.

ఉద్యోగులపై విచారణకు ఆదేశాలు

● ఉత్తర్వులు జారీ చేసిన రీజనల్ డైరెక్టర్

కర్నూలు న్యూసిటీ, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): కర్నూలు నగరపాలక సంస్థ, నంద్యాల, డోన్ మున్సిపాలిటీల్లో పని చేస్తున్న ప్లానింగ్, అమ్యూనిటీస్ కార్యదర్శులపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టాలని అనంతపురం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రీజనల్ డైరెక్టర్ గుజ్జుల నాగరాజు శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. డోన్ మున్సిపాలిటీ పరిధిలో నిర్మించిన ట్యాంకుల్లో అవినీతి జరిగినట్లు ఉన్నతాదికారుల నుంచి నివేదికలు అందాయని పేర్కొన్నారు. ఈమేరకు కర్నూలు, నంద్యాల, డోన్ మున్సిపాలిటీలలో విచారణ చేపట్టేం దుకు కర్నూలు, నంద్యాల, గుంతకల్ మున్సిపాలిటీల నుంచి డీఈఈ, ఏఈఈలను విచారణ అధికారులుగా నిమయించారు. ఈ మేరకు సంబంధిత అధికారులను తక్షణమే రిలీవ్ చేయాలని ఆర్‌డీ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఉద్యోగుల కిడ్నాప్ కలకలం

చర్యలు తీసుకోవాలి: మాజీ ఎమ్మెల్యే బిజేంద్రారెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి

ఆళ్లగడ్డ, నవంబరు 14(ఆంధ్ర జ్యోతి): నంద్యాల విజయ డెయిరీ ఎన్నికల విధులకు వెళ్తున్న ఇద్దరు ఉద్యోగులను శుక్రవారం గుర్తుతెలియని వ్యక్తులు బలవంతంగా వాహనంలో ఎక్కించుకొని పోవడం కలకలం రేపింది. ఈవిషయంపై మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి ఆళ్లగడ్డ పట్టణ సీఐ యుగంధర్‌ను కలిసి కిడ్నాప్ చేసినవారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈసందర్భంగా బిజేంద్రారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ విజయ పాల డెయిరీ ఎన్నికలకు సంబంధించి విధులు నిర్వహించేందుకు వెళుతున్న ఉద్యోగులు టిఫిన్ చేస్తుం డగా బలవంతంగా వాహనంలో ఎక్కించుకొని పోయారని తెలిపారు. చిన్నస్థాయి ఉద్యో గులను కూడా ప్రత్యర్థులు టార్గెట్ చేయడం హేయమైన చర్య అన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని, అవసరమైతే న్యాయపరంగా పోరాడుతామన్నారు.

యువకుడి ఆత్మహత్య

జూపాడుబంగ్లా, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పారుమంచాల గ్రామానికి చెందిన సతీష్ (23) గురువారం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంట్లో ఎవరులేని సమయంలో ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. తండ్రి దేవదాసు కూలిపనివెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చేసరికి తలుపులు వేసి ఉన్నాయి. పగులగొట్టి చూడగా సతీష్ ఉరి వేసుకుని కనిపించాడు. దేవదాసు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మల్లికార్జున తెలిపారు. కొడుకు తరచూ కడుపునొప్పితో బాధపడుతుండేవాడని, కడుపునొప్పి తాళలేక ఉరివేసుకుని ఉంటాడని తండ్రి తెలిపారు. మృతదేహాన్ని నందికొట్కూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోస్టుమార్టం చేయించామని, కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

విద్యుదాఘాతంతో కౌలు రైతు మృతి

ఓర్వకల్లు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నన్నూరు గ్రామంలో విద్యుదాఘాతంతో కౌలు రైతు బోయ పెండేకంటి రామకృష్ణ (50) శుక్రవారం మృతి చెందాడు. నన్నూరు గ్రామానికి చెందిన రామకృష్ణ రెండెకరాలు కౌలుకు తీసుకుని ఆకుకూరలు పండిస్తున్నాడు. ఉదయం ఆకు కూరలకు నీరు కట్టేందుకు వెళ్లాడు. మోటారు వద్ద స్విచ్ ఆన్ చేయగా.. విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు. రామకృష్ణకు భార్య సావిత్రి, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతూ విశ్రాంత ఉద్యోగి..

కర్నూలు క్రైం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడిన విశ్రాంత ఉద్యోగి సుంకన్న (72) అనే వృద్ధుడు చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతి చెందారు. బి-తాండ్రపాడు చెందిన సుంకన్న అనే వృద్ధుడు మహేశ్వరాచారి అనే మరో వ్యక్తితో కలిసి మోటారు సైకిల్‌పై వెళ్తుండగా.. నంద్యాల చెక్‌పోస్టు సమీపంలో గుర్తు తెలియని వాహనం గురువారం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గాయపడిన సుంకన్నను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ట్రాఫిక్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. సుంఅగ్నిమాపక శాఖలో ఉద్యోగిగా పని చేసి రిటైర్డు అయ్యారు.

వ్యక్తి మృతదేహం లభ్యం

వెల్దుర్తి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): వెల్దుర్తిలోని లద్దగిరి రోడ్డులో నార్లాపురం గ్రామ పొలాల్లో గురువారం వ్యక్తి మృతదేహం లభ్యమైంది. గుంటుపల్లి గ్రామానికి చెందిన గొల్ల సుధాకర్ (42) తనకున్న రెండెకరాల పొలాన్ని సాగుచేసుకుంటూ జీవనం సాగించేవాడు. అయితే ఆయన మృతి చెందారు. మృతికి గల కారణాలు పోలీసు విచారణలో తెలియాల్సి ఉంది. సుధాకర్‌కు ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని వెల్దుర్తి ఆసుపత్రికి తీసుకెళ్లారు.

విద్యుత్ ఉద్యోగుల బదిలీల్లో అవకతవకలు

● యూనియన్ నాయకుడికి కీలక బాధ్యతలు
● సీఎండీ అనుమతి లేకుండానే జేఏఓగా ఆర్డరు
● నిబంధనలకు విరుద్ధమన్న యూనియన్ నాయకులు



కల్లూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): కర్నూలు విద్యుత్‌శాఖ సర్కిల్ కార్యాలయం ఉద్యోగుల బదిలీల్లో అవకతవకలు చోటు చేసుకున్నాయి. ఓ యూనియన్‌లో కీలకంగా పనిచేస్తున్న ఉద్యోగిని అడ్మినిస్ట్రేషన్ సెక్షన్ జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్‌గా బదిలీ చేయడం పట్ల విమర్శలు వెల్లువెత్తాయి. ఉమ్మడి జిల్లాలో డిస్కం పరిధిలో నిర్వహించిన జేఏఓలకు సీఎండీ ఉత్తర్వులు అందించగా కర్నూలు నుండి పదోన్నతిపై తిరుపతికి వెళ్లిన అధికారి జేఏఓ బదిలీ ఉత్తర్వులు ఇవ్వడం పట్ల ఉద్యోగ సంఘాల నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసి గొడవకు దిగినట్లు తెలిసింది. తక్షణమే ఆ ఆర్డరును రద్దు చేయాలని ఉద్యోగ సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ అనుమతి లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నిషేధం ఉన్నప్పటికీ ఆర్డరు ఇవ్వడంపై ఉద్యోగ సంఘాల నాయకులు మండిపడుతున్నారు. పీఆర్ఈ సెక్షన్ జేఏఓగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగికి కీలకమైన అడ్మినిస్ట్రేషన్ సెక్షన్‌లో యూనియన్ నాయకుడికి జేఏఓగా బదిలీ చేయడంతో ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఏడీఎం సెక్షన్‌లో జేఏఓగా పనిచేస్తున్న రాఘవను పీఆర్ఈ సెక్షన్ జేఏఓగా బదిలీ ఉత్తర్వులు ఇచ్చారు. ఉమ్మడి జిల్లాలో జరిగిన జేఏఓలకు సీఎండీ బదిలీ ఉత్తర్వుల అందిస్తే సదరు ఉద్యోగికి ఎస్ఈనే బదిలీ ఉత్తర్వులు ఇవ్వడంలో ఆంతర్యమేంటని పలువురు ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. అడ్మినిస్ట్రేషన్ సెక్షన్‌లో ఇప్పటి వరకు యూనియన్ నాయకుడికీ బాధ్యతలు ఇవ్వలేదు. నిబంధనలను తోసిపుచ్చి ఒక యూనియన్‌కు మాత్రమే మంచి చేసేలా వ్యవహరించడం పట్ల ఉద్యోగులు, కార్మికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యూనియన్ నాయకులకు అడ్మినిస్ట్రేషన్ బాధ్యతలు ఇస్తే, ఒక వర్గం యూనియన్‌కే అధిక ప్రయోజనాలు, ఉద్యోగుల బదిలీలు, పాలనలో పారదర్శకత గోప్యతకు విఘాతం కలిగే అవకాశం ఉందని ఆయా సంఘాల నాయకులు విమర్శిస్తున్నారు. సర్కిల్ ఆఫీసులో ఉండాల్సిన జేఏఓ పోస్టుల కంటే అధికంగా పోస్టులు ఏర్పాటు చేశారని ఆరోపణలున్నాయి. కర్నూలు సర్కిల్ పరిధిలో ఇలాంటి బదిలీలు చాలానే జరిగాయని, అవుట్ సోర్సింగ్ పోస్టులు మంజూరు చేశారని విచారణ జరిపితే అక్రమాలు బహిర్గతం అవుతాయని సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

● **నా దృష్టికి రాలేదు: ఎస్ఈ ఆర్. ప్రదీప్‌కుమార్**
కర్నూలు సర్కిల్ పరిధిలో జరిగిన జేఏఓ బదిలీల అక్రమాలు నా దృష్టికి రాలేదు. నిబంధనల మేరకు బదిలీల్లో డిస్కం సీఎండీ మార్గదర్శకాలు తప్పకుండా పాటించాలి.

ఆపరేటర్ల నియామకంపై దుమారం

● వైసీపీ ఎమ్మెల్యేకు ప్రాధాన్యం ఇవ్వడంపై ఆగ్రహం
● మంత్రి గొట్టిపాటి, సీఎండీకి టీడీపీ నాయకుడి ఫిర్యాదు

కల్లూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లా విద్యుత్‌శాఖలో ఆపరేటర్ పోస్టుల నియామకంపై దుమారం రేగింది. గతంలో ఇక్కడ విద్యుత్‌శాఖ ఎస్ఈగా పనిచేసిన అధికారి వైసీపీకి చెందిన ఎమ్మెల్యే సూచనలతో అధిక ప్రాధాన్యమిస్తూ పోస్టులు మంజూరు చేశారన్న ఆరోపణలు వెలువడ్డాయి. ఈవిషయంపై పలుమార్లు ఎస్ఈని నిలదీస్తే తనకు తెలియకుండా ఉద్యోగులు చేశారని తప్పించుకునేందు ప్రయత్నించారు. డిస్కం పరిధిలో ఉన్నతాధికారిపై ఒత్తిడి తెచ్చి మరి వైసీపీ ఎమ్మెల్యేకు ఆపరేటర్ పోస్టులు కేటాయించారని తెలిసి సదరు టీడీపీ నేత ఖంగుతిన్నారు. మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జ్ రాఘవేంద్రారెడ్డి చేసిన సిపార్సులను పక్కన పెట్టి వైసీపీ ఎమ్మెల్యేకు ఆపరేటర్ పోస్టులు కేటాయించడం టీడీపీ వర్గాల్లో అసంతృప్తిని పెంచింది. ఈనేపథ్యంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఏపీ ఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్(ఐఏఎస్), విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటికీ టీడీపీ నాయకుల సూచనలను పట్టించుకోవడం లేదని వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేవారు. టీడీపీ ఇన్‌చార్జ్ ఫిర్యాదు నేపథ్యంలో డిస్కం సీఎండీ స్పందించారు. కర్నూలు జిల్లాలో ఆపరేటర్ పోస్టుల నియామకంపై నిగ్గు తేల్చేందుకు ఆయన విచారణకు ఆదేశించారు. జిల్లాలో తలెత్తిన ఆపరేటర్ పోస్టుల నియామకాలు, అవకతవకలపై ప్రస్తుత కర్నూలు ఎస్ఈ ప్రదీప్‌కుమార్‌కు ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆపరేటర్ పోస్టుల కోసం ఎవరు ఒత్తిడి చేశారు, ఎవరికి ప్రాధానత్య ఇచ్చార అన్న దానిపై విచారణ చేపట్టేందుకు కన్‌స్ట్రక్షన్ డివిజన్ ఈఈ భాస్కర్‌రావును విచారణ అధికారిగా నియమించినట్లు ఎస్ఈ తెలిపారు. విచారణ పూర్తి అవగానే నివేదికను సీఎండీ శివశంకర్‌కు అందజేస్తామన్నారు.

భద్రతలేని వ్యవసాయ మార్కెట్



● గతంలో చోరీలు.. తాజాగా అగ్నిప్రమాదం
● ఆందోళన చెందుతున్న కమీషన్ ఏజెంట్లు, వ్యాపారులు
● సెస్సు వసూలులో అగ్రస్థానంలో ఉన్నా నిష్ప్రయోజనం

ఎమ్మిగనూరు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ వేరుశనగ విక్రయాలకు పెట్టింది పేరు.. జిల్లాలో ఉన్న ప్రధాన వ్యవసాయ మార్కెట్లతో పోటీ పడుతూ ప్రతి ఏడాది టార్గెట్‌ను మించి సెస్సు వసూలులో అగ్రస్థానంలో నిలుస్తోంది. ఈ మార్కెట్‌కు ఎమ్మిగనూరు, మంత్రాలయం, పత్తికొండ, కోడుమూరు నియోజకవర్గాలతో పాటు పక్క రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక ప్రాంతాల నుంచి పెద్దఎత్తున రైతులు వేరుశనగ, ఆముదాలు, మొక్కజొన్న తదితర పంట ఉత్పత్తులను అమ్మకానికి తీసుకొస్తారు. దీంతో ప్రతి ఏడాది కోట్లలో లావాదేవీలు జరుగుతాయి. ఇలాంటి వ్యవసాయ మార్కెట్‌లో గతంలో మార్కెట్‌లోని గోడౌన్లలో చోరీలు జరగగా.. ఇటీవల మార్కెట్ వెనుక భాగంలో ఉన్న గోడౌన్లలో ఖాళీసంచులు కాలి బూడిదయ్యాయి. సరుకుకు భద్రత కరువైందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.



కాలిపోతున్న ఖాళీ సంచులు (ఫైల్)

80మంది కమీషన్ ఏజెంట్లు: వ్యవసాయ మార్కెట్ కమిటీలో 80మంది కమీషన్ ఏజెంట్లు ఉండగా ఇందులో 60మంది దాకా పంట ఉత్పత్తులను క్రయవిక్రయాలు చేస్తున్నారు. మార్కెట్‌లో 84 గోడౌన్లు ఉండగా 15వరకు మరమ్మతులకు గురై నిరుపయోగంగా ఉన్నాయి. ప్రతినెల ఈ గోదాములనుంచి దాదాపు రూ. 1.60లక్షల ఆదాయం సమకూరుతోంది. అలాగే మార్కెట్ వెనుక భాగంలో 5000 మెట్రిక్ టన్నుల సరుకును నిలువచేసే భారీ గోదాము సైతం ఉంది. అలాగే కరోనా సమయం నుంచి మార్కెట్‌లో కూరకాయల హోల్‌సేల్ మార్కెట్ నడుస్తోంది. ఇందులో దాదాపు 30 మందికి పైగా చిన్న చితక వ్యాపారులు వ్యాపారాలు సాగిస్తున్నారు. వీరి నుంచి ఏడాదికి దాదాపు రూ. 30లక్షలకు పైగానే ఆదాయం సమకూరుతోంది.

రూ. 850 కోట్ల టర్నోవర్: ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్‌లో గత ఏడాది దాదాపు రూ. 850కోట్ల పంట ఉత్పత్తుల క్రయ విక్రయాల టర్నోవర్ జరిగింది. దీంతో మార్కెట్‌కు దాదాపు రూ. 8.50కోట్ల సెస్సు వసూలైంది.

గతంలో చోరీలు.. తాజాగా అగ్ని ప్రమాదం: వ్యవసాయ మార్కెట్‌లో ఎంతో విలువైన పంట ఉత్పత్తులు తొమ్మిది నెలలపాటు క్రయవిక్రయాలు జరుగుతుంటాయి. రైతులతో పాటు వ్యాపారులు పంట ఉత్పత్తులను నిలువ చేస్తుంటారు. కమీషన్ ఏజెంట్లు సైతం సరుకుతో పాటు ఖాళీసంచులను గోదాముల్లో ఉంచుకుంటారు. ఇలాంటి మార్కెట్‌లో గత రెండేళ్ల క్రితం ముగ్గురు కమీషన్ ఏజంట్లకు చెందిన గోడౌన్లలో ఒకే రోజు చోరీలు జరిగాయి. గోడౌన్లలో నగదుతో పాటు వస్తువులను దుండగులు ఎత్తుకెళ్లారు. అలాగే ఏడాదిన్నర క్రితం మూడు దుకాణాల్లో వేరుశనగ బస్తాలను గుర్తు తెలియని వ్యక్తులు మాయం చేశారు. గతం వారంలో ఓ దుకాణంలో వ్యాపారులు పెట్టిన ఆముదాల బస్తాలో దాదాపు 10కేజీల ఆముదాలను దుండగులు తస్కరించారు. ఇటీవల వెనుక ఉన్న గోడౌన్ల దగ్గర భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకొని ఖాళీ సంచుల వ్యాపారులు నిలువ చేసుకున్న రూ. 5లక్షల విలువ చేసే ఖాళీ సంచులు కాలిబూడిదయ్యాయి. మార్కెట్‌లో అగ్నిప్రమాదం చోటు చేసుకున్న విషయం మార్కెట్‌లో పనిచే స్తున్న సెక్యూరిటీ గార్డుల కన్నా ముందుగా సమీపంలో ఉన్న శిల్పాకాలనీవాసులు గమనించి మార్కెట్ సిబ్బందిని అప్రమత్తం చేశారు. అప్పుడు సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. దీన్ని బట్టి చూస్తే మార్కెట్‌లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులు ఏమేరకు పహారా కాస్తున్నారో అర్థమవుతోంది. ఎంతసేపు మార్కెట్ గేట్ దగ్గర ఉంటున్నారే తప్ప మార్కెట్‌లో భద్రత గురించి పట్టించు కోవటం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేగాక మార్కెట్ లో భద్రతా చర్యల్లో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు గతకొన్ని రోజులుగా పనిచేయటం లేదు. దీనికి తోడు మార్కెట్‌లో కూరగాయల హోల్‌సేల్ వ్యాపారాలు జరుగుతుండటంతో.. మార్కెట్‌లోకి ఎవరు వస్తున్నదీ, ఎందుకు వస్తున్నదీ అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. దీని వల్లే మార్కెట్ భద్రత దెబ్బ తింటోందని కమీషన్ ఏజెంట్లు, కొనుగోలుదారులు, రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మార్కెట్ భద్రతపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు పేర్కొంటున్నారు.

● **50 సీసీ కెమెరాలు, లైటింగ్ ఏర్పాటు చేస్తున్నాం**
మార్కెట్‌లో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంపై పోలీసులకు ఫిర్యాదు చేశాం. విచారణ చేసి చర్యలు తీసుకుంటారు. అలాగే మార్కెట్‌లో భద్రతా చర్యల్లో భాగంగా 50 సీసీ కెమెలు ఏర్పాటు చేసేందుకు టెండర్ పిలిచాం. అలాగే మార్కెట్ అంతటా లైటింగ్ ఏర్పాటు చేస్తాం. మూడు సెక్యూరిటీ గార్డులు ఖాళీగా ఉన్నయి. వాటిని కూడా భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.
– చంద్రమౌళి, మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి, ఎమ్మిగనూరు



వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం

ఉల్లిని వదిలేశారు..



నగల్లపాడులో ఉల్లిగడ్డలను సంచుల్లోకి వేసుకుంటున్న ప్రజలు

చాగలమర్రి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఉల్లిపంట రైతులకు కన్నీరు పెట్టిస్తోంది. మూడు నెలలు కష్టించి పండించిన ఉల్లిపంటకు ధర లేక రైతులు నష్టపోయారు. నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం నగల్లపాడు గ్రామంలో రైతు రామిరెడ్డి శుక్రవారం పంట పొలంలో ఉల్లి కుప్పలను వదిలేశారు. విషయం తెలుసుకున్న ప్రజలు పొలం వద్దకు వెళ్లి సంచుల్లో ఉల్లిగడ్డలను నింపుకొని తీసుకెళ్లారు. ఉల్లిగడ్డలను గొర్రెలకు మేతగా వదిలేశారు. కోత కోసిన ఉల్లిగడ్డలు వర్షానికి తడిచి దెబ్బతిన్నాయి. దీంతో రైతుకు తీరని నష్టం వాటిల్లింది. కేజీ ధర రూ.2 పలుకుతున్న ఉల్లిగడ్డల కోత కూలి ఎకరాకు రూ.20 వేలు అవుతుండటంతో పంట పొలాల్లోనే వదిలేశామని రైతు రామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మూడు ఎకరాలకు రూ.2 లక్షలు ఖర్చు చేశామని, పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేకపోవడంతో పంటను వదిలేశామని అన్నారు. పంట చేతికొచ్చాక ధర పతనం కావడంతో కొనుగోలు చేసేందుకు వ్యాపారులు కూడా ముందుకు రావడం లేదు. ప్రభుత్వం స్పందించి ప్రత్యామ్నాయ పంట సాగు చేసుకునేందుకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలని రైతు కోరారు.

చెక్క రథంపై ప్రహ్లాదరాయల విహారం



చెక్క రథంపై ఊరేగుతున్న ప్రహ్లాదరాయలు

మంత్రాలయం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠంలో ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలు చెక్క రథంపై విహరించారు. శుక్రవారం కార్తీక దశమి శుభ దినంను పురస్కరించుకుని శ్రీమఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో పండితులు, అర్చకులు రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి విశేష పూజలు నిర్వహించారు. చెక్క రథాన్ని వివిధ పుష్పాలతో చూడ ముచ్చటగా అలంకరించి, వేద పండితుల మంత్రోచ్ఛరణలు, మంగళ వాయిద్యాలు భక్తుల హర్ష ధ్వానాల మధ్య ప్రహ్లాదరాయలను అధిష్ఠించి ఆలయ ప్రాంగణం చుట్టూ ఊరేగించారు. అనంతరం ఊంజల మంటపంలో ఊంజలసేవలో స్వామివారిని ఊగించారు. అంతకు ముందు స్వామి వారికి పాదపూజ చేసి పల్లకిలో ఊరేగించి హారతులు నిర్వహించారు. పీఠాధిపతి పూర్ణబోధ పూజ మందిరంలో సంస్థాన పూజలో భాగంగా మూలరాములకు బంగారు నాణేలతో అభిషేకం చేశారు. ఇది భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది

పిల్లల ప్రాణాలతో చెలగాటం



అప్పనపల్లె - రుద్రవరం రహదారిపై ఆటోలో ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న చిన్నారులు

రుద్రవరం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): రుద్రవరం - అప్పనపల్లె రహదారిలో ఆటోలో పిల్లలు వేలాడుతూ ప్రయాణం చేశారు. శుక్రవారం అప్పనపల్లె - రుద్రవరం గ్రామాల మధ్య ఈ దృశ్యాన్ని ఆంధ్రజ్యోతి క్లిక్ మనిపించింది. ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యులని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి ప్రమాదకర ప్రయాణాలను అరికట్టాలని కోరుతున్నారు.

సీఐఐ సమ్మిట్‌లో ఎంపీ బస్తిపాటి


కేంద్ర మంత్రులు, వ్యాపారవేత్తలతో ఎంపీ బస్తిపాటి

కర్నూలు అర్బన్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): భారత పరిశ్రమల శాఖ(సీఐఐ), రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా చేపట్టిన సమ్మిట్‌కు ఎంపీ బస్తిపాటి నాగరాజు హాజరయ్యారు. శుక్రవారం విశాఖలోని ఆంధ్ర విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న 30వ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌లో కేంద్ర మంత్రులు, వ్యాపార వేత్తలతో సమావేశమైన ఎంపీ చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రూ. 10 లక్షలకోట్లు పెట్టుబడులే లక్ష్యంగా సీఐఐ భాగస్వామ్య సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఎన్నికల వ్యవస్థను బీజేపీ ఖూనీ చేసింది

కర్నూలు అర్బన్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా ఎన్నికల వ్యవస్థను ఓటు చోరీతో బీజేపీ ఖూనీ చేసిందని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేంద్ర నాయుడు అన్నారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీకి ఎన్నికల కమిషన్ తొత్తుగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. 21న ఏపీ ఎన్నికల కమిషన్ కార్యాలయం ఎదుట జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకట్, హనీఫ్, దయా, అరుణ, జయ రాజు, సూర్య పాల్గొన్నారు.

● బీహార్ ఎన్నిక ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని డీసీసీ సెక్రటరీ సుబ్బరాయుడు అన్నారు. శుక్రవారం నగరంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసీ మీద నమ్మకం లేకుండా పోయిందని, రాబోయే రోజుల్లో బ్యాలెట్ పేపర్ ద్వారానే దేశంలో ఎన్నికల ప్రక్రియ కొనసాగించాలని కోరారు.

'భవన క్రమబద్ధీకరణకు సదవకాశం'

కర్నూలు న్యూసిటీ, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్, లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ పథకాల సదవకాశాన్ని నగరవాసులు సద్వినియోగం చేసుకోవాలని, ఈ పథకాల అమలు వేగవంతం చేయాలని నగర పాలక కమిషనర్ పి.విశ్వనాథ్ సిబ్బందికి ఆదేశించారు. శుక్రవారం నగర పాలక సమావేశ భవనంలో ఓపెన్ ఫోరం కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుంచి అనుమతుల అర్జీలు స్వీకరించారు. అనంతరం కమిషనర్ ప్లానింగ్ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ వచ్చే ఏడాది జనవరి 23 నాటికి ఎల్ఆర్ఎస్, మార్చి చివరి నాటికి బీపీఎస్ గడువు కొనసాగుతుందని, ఆలోపు క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని పేర్కొన్నారు. డిప్యూటీ సిటీ ప్లానర్ వై. వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్‌బాషా, సూపరింటెండెంట్ సుబ్బన్న పాల్గొన్నారు.

ఎర్రజెండాలన్నీ ఏకం కావాలి

● సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య

కర్నూలు న్యూసిటీ, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): నేపాల్‌లో తొమ్మిది కమ్యూనిస్టుల పార్టీలు ఒక్కటై కార్యాచరణ ప్రకటించి ఒకటిగా కొనసాగే వచ్చినట్లు ఇక్కడ కూడా ఎర్రజెండాలు అన్ని ఏకం కావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య అన్నారు. శుక్రవారం సీఆర్ భవన్‌లో పార్టీ కౌన్సిల్ సమావేశం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు కే.రామాంజనేయులు, పి.రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, సహాయ కార్యదర్శి లెనిన్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలని, ప్రజా ఉద్యమాలు నిర్వహించి ప్రజలకు అండగా నిలవాలని కోరారు. ఇటీవల మృతి చెందిన సురవరం సుధాకర్‌రెడ్డి, స్టాలిన్, చిన్నటేకూరు, తెలంగాణ బస్సు ప్రమాదాల్లో మృతి చెందిన వారికి, ఢిల్లీ పేలుళ్ల మృతులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో వందలాది మావోయిస్టు నేతలను, సభ్యులను హత్య చేస్తున్నారు. డిసెంబరు 26న తెలంగాణ రాష్ట్రం ఖమ్మంలో నిర్వహించే శతజయంతి ఉత్సవాల ర్యాలీలో వేలాది మంది పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా కార్యవర్గసభ్యులు లలితమ్మ, శ్రావణి, రాజాసాహెబ్, రామక్రిష్ణారెడ్డి, నబిరసూల్ పాల్గొన్నారు.

కంది ధర పతనం

కర్నూలు అగ్రికల్చర్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): కర్నూలు మార్కెట్ యార్డులో రైతులు వివిధ ప్రాంతాల నుంచి కందులను తీసుకువస్తే కనీస మద్దతు ధర కూడా అందని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం క్వింటా కందులకు రూ.7,750లు మద్దతు ధరను ప్రకటించింది. శుక్రవారం కర్నూలు మార్కెట్ యార్డులో కందులకు గరిష్ట ధర క్వింటాలకి రూ.6,309, మధ్యస్థ ధర రూ.5,969లు, కనిష్ట ధర రూ.3,697లు మాత్రమే దక్కింది. అదే విధంగా వేరుశనగ కాయలకు మద్దతుధర రూ.7,200 కాగా, కర్నూలు మార్కెట్‌యార్డులో కేవలం గరిష్ట ధర రూ.6,786, మధ్యస్థ ధర రూ.4,958, కనిష్ట ధర కేవలంగా రూ.1000లు దక్కడంతో రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. మొక్కజొన్నకు మద్దతు ధర క్వింటాలుకి రూ.2,400లు మద్దతు ధరగా ప్రకటించారు. అయితే కర్నూలు యార్డులో గరిష్ట ధరనే రూ.1,792లు, మధ్యస్థ ధర రూ.1,749లు, కనిష్ట ధర రూ.1,439 మాత్రమే అందింది. ఉల్లికి ప్రభుత్వం క్వింటాలుకి రూ.1,200లు మద్దతు ధరను ప్రకటిస్తే.. కర్నూలు మార్కెట్ యార్డులో గరిష్ట ధర రూ.1,089లు, మధ్యస్థ ధర రూ.595లు, కనిష్ట ధర రూ.210 దక్కింది.

ఘనంగా బాలల దినోత్సవం


రవీంద్ర పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కరస్పాండెంట్ పీవీవీ సుబ్బయ్య


గూడూరులో..


కాంగ్రెస్ కార్యాలయంలో..

కర్నూలు ఎడ్యుకేషన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): బాలల దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం స్థానిక నగరంలోని పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతర జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలల ప్రాంగణాల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను అలరించాయి.

● స్థానిక ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి రవీంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకులు జి.పుల్లయ్య, కళాశాల ప్రిన్సిపల్ నాగస్వామి నాయక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

● స్థానిక రెవెన్యూ కాలనీ మాధవీనగర్‌లోని రవీంద్ర పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు పాఠశాల కరస్పాండెంట్ పీవీవీ సుబ్బయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

● స్థానిక మాధవీనగర్‌లోని నారాయణ పాఠశాలలో ప్రిన్సిపాల్ మహ్మద్ అల్తాఫ్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు జరిగాయి. పాఠశాల ఏజీఎం అన్వర్‌బాషా ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

● స్థానిక కేవీఆర్ గార్డెన్‌లోని కేవీఆర్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ సాధు శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ విజయలక్ష్మి జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

● స్థానిక నగర శివారులోని రిడ్జ్ పాఠశాలలో పండిత్ జవహర్ లాల్ నెహ్రూజీ జయంతి వేడుకల్లో పాఠశాల విద్యార్థి నాయకత్వ సంబరాలు అంబరాన్నంటాయి. కార్యక్రమంలో సీఈవో గోపీనాథ్, కో-సీఈవో గోపీనాథ్ సౌమ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గూడూరు: గూడూరు జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు నాసిర్ హుసేన్ ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, రవికుమార్, భాస్కర్, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

కర్నూలు హాస్పిటల్: కర్నూలు మెడికవర్ హాస్పిటల్‌లో బాలల దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులకు శుక్రవారం ప్రత్యేకంగా మార్చేందుకు పలు వినోదాత్మక, సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లలకే క్రాఫ్ట్, డ్రాయింగ్ కలర్ ఫిల్లింగ్ చెస్ వంటి ఆటలు ఆడించారు. అనంతరం గెలుపొందిన చిన్నారులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హాస్పిటల్ పీడియాట్రీషియన్ వైద్యులు డాక్టర్. సింధూరారెడ్డి, డాక్టర్ గణేష్, డా. అనూష, డా. మమత, క్లస్టర్ హెడ్ డా.వై.మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

కర్నూలు అర్బన్: జవహర్‌లాల్ నెహ్రూ ఆధునిక భారతదేశ నిర్మాత అని మాజీ ఎమ్మెల్సీ ఎం. సుధాకర్ బాబు అన్నారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి మూలింటి మారెప్ప, దామోదరం రాధాకృష్ణ, మహేంద్రనాయుడు, షేక్ బాజాహుసేన్, తదితరులు పాల్గొన్నారు.

మిగిసిన కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఎన్నికలు

● అధ్యక్ష, కార్యదర్శులుగా మనోహర్‌రెడ్డి, రాముడు


మాట్లాడుతున్న నూతన కార్యవర్గ సభ్యులు

కర్నూలు న్యూసిటీ, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): కర్నూలు మున్సిపల్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు శుక్రవారం చట్టబద్ధంగా నిర్వహించారు. డీవీఆర్ హోటల్ సమావేశ భవనంలో అధ్యక్ష పదవికి ఇద్దరు పోటీ పడ్డారు. మొత్తం 110 మంది కాంట్రాక్టర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. అయితే ఎం.మనోహర్‌రెడ్డి, జి.రాముడు పోటీలో ఉన్నారు. పోలింగ్ అనంతరం నిర్వహించిన ఓట్ల లెక్కింపులో మనోహర్‌రెడ్డికి 64 ఓట్లు, జి.రాముడుకి 42 ఓట్లు రాగా మిగిలిన చెల్లని ఓట్లుగా ఎన్నికల అధికారులు నిర్ధారించారు. ఈ మేరకు 64 ఓట్లు వచ్చిన మనోహర్‌రెడ్డిని అధ్యక్షుడిగా, 42 ఓట్లు వచ్చిన జి.రాముడిని ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక చేస్తూ ఎన్నికల అధికారి ప్రకటించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి వెల్లడించారు. గౌరవ అధ్యక్షుడిగా ఎం.షరీఫ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎ.నరసింగరావు, ఉపాధ్యక్షులుగా ఎండీరఫీ, కే.రంగస్వామి, బి.వీరేష్, గౌరవ సలహాదారులు ఏ.సాంబశివరావు, సాయిఅభిరామ్, ఎస్‌ఏ.బషీర్, టి.శేఖర్, రఘోత్తముడు, కోశాధికారి ఎస్.సతీష్‌కుమార్, సంయుక్త కార్యదర్శి ముఖీస్, అసిస్టెంట్ కార్యదర్శి శ్రీకాంత్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రేవంత్ కుమార్, లీగల్ అడ్వైజర్ టి.జీ.చిన్నతాతతో పాటు ఈసీ సభ్యులను ప్రకటించారు. ఎన్నికల అధికారులుగా న్యాయవాదులు వ్యవహరించారు.

లేపాక్షి ఎంపోరియంలో ధరలు తగ్గింపు

కర్నూలు కల్చరల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): హస్తకళా ఉత్పత్తులు, చేనేత వస్త్రాలను ప్రత్యేక తగ్గింపు ధరలతో విక్రయిస్తున్నట్లు నగరంలోని లేపాక్షి హస్తకళ ఎంపోరియం మేనేజర్ బి. తిమ్మయ్య తెలిపారు. శుక్రవారం నగరంలోని పెద్ద పోస్ట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న లేపాక్షి ఎంపోరియంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రానున్న క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగలను పురస్కరించుకొని, లేపాక్షి ఎంపోరియంలోని వస్తు, వస్త్రాలపై ఈ రాయితీ ధరలు ప్రకటించినట్లు ఆయన తెలిపారు. అన్ని వస్తువులపై 10 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని, ఎంపిక చేసిన హస్తకళ ఉత్పత్తులపై 20 నుంచి 30 శాతం తగ్గింపు ఉంటుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆదివారాలు కూడా తమ ఎంపోరియం తెరిచే ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

చెన్నరాయుని తిప్పను నీటితో నింపాలి

కల్లూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): గాజులదిన్నె రిజర్వాయర్ నీటితో చెన్నరాయునితిప్పను నింపాలని సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్ డిమాండ్ చేశారు. శుక్రవారం కల్లూరు మండలం కే.మార్కాపురం సమీపంలోని చెన్నరాయునితిప్పను సీపీఎం బృందం సభ్యులు పరిశీలించారు. డి.గౌస్‌దేశాయ్ మాట్లాడుతూ ఆయకట్టు విస్తీర్ణాన్ని పెంచి రైతులకు సాగునీరు, పది గ్రామాల ప్రజలకు తాగునీరు అందించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మధు, సుదర్శనం, మద్దిలేటి, గౌస్ పాల్గొన్నారు.

గృహ నిర్మాణాల్లో వేగం పెంచండి

● హౌసింగ్ పీడీ చిరంజీవి

కల్లూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): లబ్ధిదారులు గృహ నిర్మాణాల్లో వేగం పెంచాలని హౌసింగ్ పీడీ చిరంజీవి సూచించారు. శుక్రవారం కల్లూరు మండలం యాపర్లపాడు గ్రామంలో ఆయన ఏఈఈ జి.నాగేశ్వరరెడ్డితో కలిసి పర్యటించారు. హౌసింగ్ పీడీ పీఎంఏవై2.0 గ్రామీణ పథకం కింద మంజూరైన ఇళ్లను పరిశీలించారు. గ్రామంలో 57 మంది ఇళ్ల స్థలాలకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

బాలసదన్‌ను సందర్శించిన జేసీ

కల్లూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): కల్లూరు మండలం పెద్దపాడు బాలసదన్‌ను జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం ఆయన బాలసదన్ హాస్టల్, కిచెన్, వాష్‌రూంలను పరిశీలించారు. పిల్లలతో మాట్లాడి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. బాలసదన్‌ను శుభ్రంగా ఉంచాలని జాయింట్ కలెక్టర్ నూరుల్‌కమర్ బాలసదన్ ఇన్‌ఛార్జ్‌ను ఆదేశించారు.

వర్ష పాఠశాలలో ఘనంగా ఎక్స్‌పో


పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎక్స్‌పోను తిలకిస్తున్న ఉపాధ్యాయులు

కర్నూలు ఎడ్యుకేషన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక బిర్లాగేట్ వద్దలో వర్ష ఆర్‌బీఎం పాఠశాలలో శుక్రవారం చిన్నారులు తయారు చేసిన క్రాఫ్ట్ ఎక్స్‌పోను ప్రైమరీ తరగతి విద్యార్థులు ప్రదర్శించారు. భగవద్గీత శ్లోకాలు, వేమన పద్యాలు, ప్యామిలీ ట్రైమ్, ఫ్రూట్ ట్రైమ్స్ చక్కగా ప్రదర్శనలలో చేశారు. నీతి కథలు, గణితశాస్త్రంలో లాజిక్స్, సైన్స్‌లో తయారు చేసిన ఎక్స్‌పెరిమెంట్లు చిన్నారులు ప్రదర్శించారు.

ఎంఆర్ లినాక్‌తో రేడియేషన్ చికిత్సలో కొత్త నాంది

కర్నూలు హాస్పిటల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఎంఆర్ లినాక్‌తో రేడియేషన్ చికిత్సలో కొత్త యుగానికి నాంది అని యశోద ఆసుపత్రి హైటెక్ సిటీ సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ అంకాలజిస్టు డా.ఎం.సునీత అన్నారు. నగరంలోని యశోద మెడికల్ సెంటర్‌లో శుక్రవారం ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం హాస్పిటల్‌లో ఉపయోగిస్తున్న ఎంఆర్-లీనాక్ సేవలు ప్రపంచంలో అత్యాధునిక రేడియేషన్ యంత్రాల్లో ఒకటన్నారు. సాధారణ రేడియేషన్‌తో రోగులకు తలనొప్పి, బలహీనత, వాంతులు, మూత్రంలో రక్తం మోషన్ కర్రం వంటి సైడ్ ఎఫెక్ట్‌లు వస్తాయని, కానీ ఎంఆర్ లినాక్‌లో వీటిని నివారించవచ్చన్నారు. క్యాన్సర్‌కు ప్రతి రోజు శరీరంలో వచ్చే మార్పులను గుర్తించి చికిత్స అందించనున్నట్లు తెలిపారు.

రేపు కార్తీక వన భోజనాలు

కర్నూలు కల్చరల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): కర్నూలు నగర బలిజ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు నగర శివారులోని జి.పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల వెనుకగల విద్యాపీఠం పాఠశాలలో బలిజ కార్తీక వనభోజన మహోత్సవం జరుగుతుందని సంఘం అధ్యక్ష కార్యదర్శులు గాండ్ల లక్ష్మన్న, మండ్లెం రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, రాష్ట్ర కాపు జేఏసీ చైర్మన్ చందు జనార్దన్, జనసేన ఐటీ విభాగం కోఆర్డినేటర్ కోటేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. జిల్లాలోని బలిజ కులస్థులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

● నగరంలోని బొందిలి రాజ్‌పుత్ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు పాతబస్టాండ్‌లోని యునైటెడ్ క్లబ్‌లో వనభోజన మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర చైర్మన్ డి. విక్రమ్‌సింగ్, సభ్యుడు రామచంద్ర సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. బొందిలి రాజ్‌పుత్ కుటుంబ సభ్యులంతా హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు.

నేటి నుంచి సత్యసాయి 100వ జయంతి ఉత్సవాలు


బ్రోచర్ల ఆవిష్కరిస్తున్న సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు

కర్నూలు కల్చరల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): పుట్టపర్తి శ్రీసత్యసాయి బాబా 100వ జయంతి ఉత్సవాలను శనివారం నుంచి ఈనెల 23 వరకు వివిధ సామాజిక సేవ, ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తున్నట్లు సత్యసాయి సేవా సమితి జిల్లా కన్వీనర్ మాకా అశోక్‌కుమార్ తెలిపారు. శుక్రవారం నగరంలోని నెహ్రూనగర్‌లోగల శ్రీసత్యసాయి మందిరంలో జయంతి ఉత్సవాల బ్రోచర్‌ను సమితి ప్రతినిధులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం, గువ్వలకుంట్ల గ్రామంలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశామని తెలిపారు.

సేంద్రియ ఎరువులతో అధిక లాభాలు

సి. బెళగల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): సేంద్రియ ఎరువులతో అధిక లాభాలు సాధించవచ్చు వ్యవసాయాధికారులు ఏడీఏ సాలురెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బ్రాహ్మణదొడ్డి గ్రామంలో వరి పంటలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఏవో మల్లేష్‌కుమార్, ఎంపీఈవోలు, రైతులు ఉన్నారు.

సరైన బ్రషింగ్ విధానాన్ని అలవర్చుకోవాలి


దంత సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న డెంటిస్టులతో విద్యార్థులు

కర్నూలు హాస్పిటల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): పిల్లలు సరైన బ్రషింగ్ విధానాన్ని అలవర్చుకోవాలని తద్వారా దంత క్షయాన్ని నివారించవచ్చునని ఇండియన్ డెంటల్ అసోసియేషన్ రాయలసీమ బ్రాంచ్ కార్యదర్శి డా.రాయపు రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం చిల్డ్రన్స్ డేను పురస్కరించుకుని ఐడీఏ రాయలసీమ బ్రాంచ్‌లో నగరంలోని వివేకానంద బాల విద్యామందిర్ పాఠశాలలో 200 మంది బాలదంత సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం కళ్యాణ్ కుమార్, ఐడీఏ దంత వైద్యులు డా.నౌషద్, డా.నరేష్, డా.నేహ, డా.అభిల, డా.సర్వాణి పాల్గొన్నారు.

మంత్రి సవితకు ధన్యవాదాలు



కర్నూలు కలెక్టరేట్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): జీవో.13 ప్రకారం గ్రామ పంచాయతీ, నగర మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని పేద బ్రాహ్మణులకు పావులు కేటాయించేందుకు నాయీ బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ విజయకుమార్ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం బీసీ సంక్షేమ శాఖ సవితను మర్యాదపూర్వకంగా కలిశారు.

ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు


నన్నూరులో మ్యాప్‌ను పరిశీలిస్తున్న తహసీల్దార్ విద్యాసాగర్

ఓర్వకల్లు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ స్థలాలు, భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ విద్యాసాగర్ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని నన్నూరు గ్రామంలో గ్రామస్థుల ఫిర్యాదు మేరకు వారిది సమీపంలో ఉన్న ఆక్రమణలకు గురైన స్థలాలను తహసీల్దార్ విద్యాసాగర్, సర్వేయర్ శంకర్ మాణిక్యంతో కలిసి స్థలాలను పరిశీలించి సరిహద్దులను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నాయకులు తలారి విజయుడు, మంపల్లీన్, వర్ల బాషా పాల్గొన్నారు.

మధుమేహం నివారణపై అవగాహన అవసరం

కోడుమూరు రూరల్, నవంబరు 14, (ఆంధ్రజ్యోతి): మధుమేహం వ్యాధి నివారణపై ప్రతి ఒక్కరూ అవగాహన ఉండాలని లద్దగిరి పీహెచ్‌సీ వైద్యాధికారి బాబ్జిర్ అన్నారు. ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా శుక్రవారం లద్దగిరి బీసీ బాలుర హాస్టల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాధితులు వైద్యుల సలహా మేరకు ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ మందులు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీహెచ్ఈవో శ్రీనివాస యాదవ్, సీహెచ్‌వో కాంత, సూపర్‌వైజర్ శారద పాల్గొన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయం

కర్నూలు న్యూసిటీ, నవంబరు 14(ఆంధ్రజ్యోతి):ప్రజారోగ్య పరిరక్షణే నగర పాలక సంస్థ ప్రధాన ధ్యేయమని కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. నగరంలో పారిశుధ్య సేవలను మరింత పటిష్టం చేయడంలో భాగంగా శుక్రవారం పాతబస్టాండ్ ప్రాంతంలో పారిశుధ్య సిబ్బందికి నూతనంగా కొనుగోలు చేసిన చెత్త డబ్బాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నగర పాలక కార్యదర్శి బి.నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌కు సన్మానం

కర్నూలు న్యూసిటీ, నవంబరు 14(ఆంధ్రజ్యోతి):నగర పాలక కమిషనర్ పి.విశ్వనాథ్, మెడికల్ హెల్త్ ఆఫీసర్ డా.నాగశివప్రసాద్‌లను టీఎన్‌టీయూసీ నాయకులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం నగర పాలక కార్యాలయంలో ఇరువురిని పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.వి.రమణ, కార్యదర్శులు ఉన్నారు.

పారదర్శకంగా ఓటర్ల జాబితా

● త్వరితగతిన ఓటర్ల మ్యాపింగ్ పూర్తి చేయాలి
● కర్నూలు నియోజకవర్గ ఆర్వో, నగర పాలక కమిషనర్ విశ్వనాథ్


హాజరైన బూత్ స్థాయి పర్యవేక్షకులు

కర్నూలు న్యూసిటీ, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): కర్నూలు నియోజకవర్గంలో ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించాలని రిటర్నింగ్ అధికారి, నగర పాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్‌టీబీసీ కాలేజీలోని నగర పాలక సమావేశ భవనంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి నిర్వహించిన వీడియో సమావేశంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అసిస్టెంట్ ఆర్ఓ, బూత్ లెవెల్ సూపర్‌వైజర్లు, ఎస్ఆర్ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. వీడియో సమావేశంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్ పాల్గొని 2002,2025 సంవత్సరాలల ఓటర్ల మ్యాపింగ్, రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాల ఎస్ఐఆర్ పనితీరుతో సంబంధించి పలు సూచనలు చేశారు. సమావేశంలో అసిస్టెంట్ ఆర్ఓ, ఆర్బన్ తహసీల్దారు రవికుమార్, డిప్యూటీ తహసీల్దారు దనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న, బూత్ స్థాయి పర్యవేక్షకులు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

కాల్వబుగ్గలో బహిరంగ వేలం


కాల్వబుగ్గలో వేలం పాట నిర్వహిస్తున్న దేవదాయ శాఖ అధికారులు

ఓర్వకల్లు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాల్వబుగ్గ రామేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం వేలం పాటలు నిర్వహించారు. దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, ఆలయ చైర్మన్ కాటెపోగు నారాయణ, ఈవో మద్దిలేటి ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. దేవాలయం సంబంధించిన తాత్కాలిక కళ్యాణ మండపం, టీటీడీ సంకీర్తి కళ్యాణ మండపం, సప్తపట్టె పావులు, మామిడితోటలు, టెంకాయచిప్పలు, చెప్పల స్టాండ్‌కు వేలం పాటలు నిర్వహించారు. రూ.18.91లక్షలకు వేలాన్ని పాటదారులు దక్కించుకున్నట్లు ఈవో మద్దిలేటి తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ సునీల్ కుమార్, ధర్మకర్త కాశీ దేవేంద్ర, ఆయా గ్రామాల నాయకులు బజారు, ప్రశాంత్, పాల మద్ద, నాగ తిరుపాలు, వేణు పాల్గొన్నారు.

రబీకి నీరు లేనట్లే..!

5వ పేజీ తరువాయి

అక్టోబరు ఆఖరు వరకు 7.823 టీఎంసీలు వాడుకోగా, నవంబరులో 2.33 టీఎంసీలు, డిసెంబరులో 2.143 టీఎంసీలు అవసరం ఉంది. అంటే.. డిసెంబరు ఆఖరు నాటికి ఎల్లెల్సీ వాటా 6.720 టీఎంసీలు మిగులు ఉంది. అలాగే.. కేసీ కెనాల్ వాటా 10 టీఎంసీలకు గాను 7.925 టీఎంసీలు కేటాయించారు. డిసెంబరులో 1.728 టీఎంసీలు వాడుకుంటే 6.197 టీఎంసీలు మిగులు ఉంటుంది. అనంతపురం జిల్లాకు 1.279 టీఎంసీలు అదనంగా వాడుకున్న నీటిని తీసేసినా డిసెంబరు ఆఖరుకు ఎల్లెల్సీ కేసీ వాటా 11.638 టీఎంసీలు మిగులు ఉంటుంది. రబీ సాగునీటికి ఇబ్బంది లేకున్నప్పటికీ డ్యాం గేట్లు అమర్చే పనుల వల్ల రబీ పంటను త్యాగం చేయక తప్పదని సాగునీటి నిపుణులు పేర్కొంటున్నారు. ఒకవేళ క్రస్ట్ లెవల్ దిగువ ఎల్లెల్సీ కాలువకు నీటిని విడుదల చేసే అవకాశం ఉన్నా.. కర్ణాటక పరిధిలో 135 కిలో మీటర్లు కాలువ ప్రవహిస్తుండటంతో కర్ణాటక ఇండెంట్ లేకుండా మన నీటివాటాను తీసుకున్నా ఎగువన జలచౌర్యం వల్ల ఏపీ సరిహద్దుకు చేరడం కష్టమే అంటున్నారు. వేసవిలో తాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా నీటిని సరఫరాకు టీబీపీ బోర్డు ప్రణాళికలు సిద్ధం చేసింది.

● తుది లెక్కల అంచనా 168 టీఎంసీలు రాష్ట్రాల వారిగా కేటాయింపులు (టీఎంసీల్లో)

రాష్ట్రం	వాటా	కేటాయింపు
కర్ణాటక	138.990	110.143
ఏపీ	66.500	52.698
తెలంగాణ	6.510	5.159
మొత్తం	212.000	168.000

● ఏపీ వాటాలో ఆయా కాలువలకు కేటాయింపులు, డిసెంబరు ఆఖరుకు వినియోగం, మిగులు (టీఎంసీల్లో)

కాలువ	వాటా	కేటాయింపు	వినియోగం	మిగులు
ఎల్లెల్సీ	24.00	19.019	12.299	6.72
కేసీ కెనాల్	10.00	7.925	1.728	6.197
హెచ్చెల్సీ	32.50	25.755	27.033	1.278 (లోటు)
మొత్తం	66.50	54.90	41.060	11.638

● తాగునీటికి ఇబ్బంది లేదు



తుంగభద్ర డ్యాం కొత్త క్రస్ట్ గేట్లు అమర్చే పనులు మొదలు పెట్టాలంటే క్రస్ట్ లెవల్ కంటే దిగువకు నీటి నిల్వ ఉండాలి. డిసెంబరు నుంచి పనులు మొదలు పెట్టేందుకు బోర్డు ఇంజనీర్లు సన్నాహాలు చేస్తున్నారు. జనవరి 10 వరకు సాగునీరు ఇస్తామని కర్ణాటక ఐసీసీ తీర్మానం మేరకు టీబీపీ బోర్డు నీటి విడుదలకు ప్రణాళిక సిద్ధం చేసింది. వేసవిలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు ఉండవు.

- వి. బాలవంద్రారెడ్డి, ఎస్ఈ, జలవనరుల శాఖ, కర్నూలు

ఘనంగా బాలల దినోత్సవం



ఆదోనిలో చిన్నారులతో ముచ్చటిస్తున్న మెజిస్ట్రేట్ శ్రీవల్లి



ఆలూరులో బహుమతులను అందజేస్తున్న వైకుంఠం జ్యోతి

ఆదోని, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): బాలల దినోత్సవాన్ని పురస్కరించకుని ఆదోని పట్టణంలో మండల న్యాయసేవ అఆధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఆర్.ఆర్.లేబర్ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెండో అదనపు జూనియర్ సివిల్ న్యాయాధికారి ఏవీఎస్ శ్రీవల్లి హాజరై బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పోటీల్లో ప్రతిభ చూపిన విజేతలకు జడ్జి శ్రీవల్లి బహుమతులు అందజేశారు.

ఆలూరు: ఆలూరు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మాజీ ప్రధాని నెహ్రూ జయంతి సందర్భంగా శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి హాజరై మాజీ ప్రధాని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. హెచ్‌ఎం సుజాత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆదోని టౌన్ : ఆవోపా, వామ్ ఆధ్వర్యంలో శుక్రవారం డీఎస్పీ బంగ్లా ప్రాంతంలోని పురపాలక పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వివిధ అంశాలపై విద్యార్థులకు పోటీలను నిర్వహించారు. పోటీలలో విజేతలకు సంస్థ సభ్యులు శ్రీనాథ్ గుప్తా, ఈరన్న శెట్టి వెంకటేశ్వర్లు, వెంకటేష్ బాబు, అనితల సౌజన్యంతో బహుమతులను అందజేశారు. వంకదారు శ్రీనాథ్ గుప్తా, వంకదారు మమతాశ్రీ, రఘు, రాజేష్, శ్రీదేవి, సంతోషి, ప్రసన్న లక్ష్మి పాల్గొన్నారు.

వెల్దుర్తి: మండలంలో మదార్‌పురం, గువ్వలకుంట్ల, వెల్దుర్తి అంగన్వాడీ కేంద్రాలలో సీడీపీవో లూక్ శుక్రవారం చిన్నారులతో కలిసి బాలల దినోత్సవం వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, చిన్నారులు పాల్గొన్నారు.

ఆదోని అగ్రికల్చర్ : నెహ్రూ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలు స్థానిక ఆర్‌ఆర్ లేబర్ కాలనీ పురపాలక ఉన్నత పాఠశాలలో జరుపుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు వీర చంద్ర యాదవ్, గిడ్డరెడ్డి, శ్రీనివాసులు చిత్రపటానికి నివాళులర్పించారు. నిర్మల, మహేశ్వరి, చక్రపాణి పాల్గొన్నారు.

పత్తికొండ టౌన్: పట్టణంలో బాలల దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో దేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఆస్పరి: మండలంలోని ఆయా పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆస్పరిలోని నారాయణ ప్రైమ్ స్కూల్‌లో సీఐ గంగాధర్, ఏపీ మోడల్ స్కూల్‌లో కర్నూలు ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ సుచిత్రకుమార్, స్థానిక గ్రంథాలయాలో మాజీ ఎంపీపీ కృష్ణయాదవ్, సర్పంచ్ మూలింటి రాఘవేంద్ర వేడుకల్లో పాల్గొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

తుగ్గలి: పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవో రమావెంకటేశ్‌గౌడు, ప్రధానోపాధ్యాయులు అగస్టీన్ అన్నారు. శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా మాజీ ప్రధాని చాచా నెహ్రూ చిత్రపటానికి అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ రవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వినతుల వెల్లువ



టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడితో మాట్లాడుతున్న పెద్దహరివాణంవాసులు

ఆదోని, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు అధ్యక్షతన శుక్రవారం జరిగిన ప్రజాదర్బార్ కార్యక్రమం పలు కీలక డిమాండ్లు, ముఖ్యంగా భూ సమస్యలపై రైతుల ఆవేదనకు వేదికైంది. ఈ కార్యక్రమంలో ఆదోని ప్రాంత అభివృద్ధి, భూముల రీసర్వేలో తలెత్తుతున్న సమస్యలపై నాయకులు, అధికారులకు ప్రజల వినతులు సమర్పించారు. ముందుగా ఆదోనిని జిల్లా కేంద్రంగానూ, పెద్దహరివాణం మండలంగా ఏర్పాటుకు సహకరించాలని మీనాక్షినాయుడుకు పెద్దహరివాణం గ్రామానికి చెందిన ఆదినారాయణరెడ్డి, మెడికల్ నాగరాజు, మధు వంటి ప్రముఖులు ఈ ప్రజాదర్బార్‌లో కోరారు. వీరు ఆదోనిని జిల్లా కేంద్రంగా, పెద్దహరివాణం గ్రామాన్ని మండలకేంద్రంగా గుర్తించాలని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడిని కోరారు. ఈఅంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి తమ ఆకాంక్షను నెరవేర్చాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రజా దర్బార్ ద్వారా ఆదోని ప్రాంత ప్రజల కీలక ఆకాంక్షలు, రైతుల భూ సమస్యలు మరోసారి ప్రముఖంగా వెలుగులోకి వచ్చాయి.

టీడీపీ నాయకుడి మృతి



సుగుణాకర్ (ఫైల్)

తుగ్గలి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో ఉంటూ ఎంతో సేవలందించిన అప్పా సుగుణాకర్ (65) మృతి చెందడం పార్టీకి తీరని లోటు. శుక్రవారం మండల పరిధిలోని ఉప్పర్లపల్లి సొసైటీ అధ్యక్షుడు అప్పా వేణుగోపాల్ సోదరుడు, టీడీపీ నాయకుడు అప్పా సుగుణాకర్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. దీంతో విషయం తెలుసుకున్న మండల టీడీపీ నాయకుడు ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బత్తిన వెంకట్రాముడు, తిరుపాల్ నాయుడు, శ్రీనివాసులుగౌడు, మిద్దె రవి, వెంకటస్వామి, నివాళి అర్పించారు.

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ



శాంతి యాగం చేస్తున్న వేద పండితులు, జయరామిరెడ్డి

తుగ్గలి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఎంతో ప్రసిద్ధి చెందిన రామలింగేశ్వరస్వామి దేవాలయంలో ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. స్వామివార్ల విగ్రహాలను గ్రామంలో ఊరేగింపు చేయడంతో పాటు వేద పండితుల చే హోమాలు, యజ్ఞయాగాలు చేశారు. శుక్రవారం మండల పరిధిలోని జొన్నగిరి రామలింగేశ్వరస్వామి దేవాలయంలో ధ్వజస్తంభ దాత రెవెన్యూ అధికారి జయరామిరెడ్డి దంపతులు రామలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి హోమం చేసి యజ్ఞంతో శాంతి పూజలు చేశారు. ఆలయ ధర్మకర్త గోపిపెద్దతిమ్మయ్య, నెల్లూరప్ప, మిద్దె రవి, పుల్లన్న, రఘు పాల్గొన్నారు.

బెల్డోణ సొసైటీ బ్యాంకు చైర్మన్‌గా రామాంజనేయులు

చిప్పగిరి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): చిప్పగిరి మండలం బెల్డోణ సొసైటీ బ్యాంకు చైర్మన్‌గా కొండా రామాంజనేయులు నియమితులయ్యారు. సొసైటీ చైర్మన్‌గా కొండా రామాంజనేయులు, డైరెక్టర్లుగా దస్తగిరిస్వామి, నంచర్ల కృష్ణవేణి ఎంపికయ్యారు.

సమస్యల పరిష్కారానికి కృషి

● వైకుంఠం జ్యోతి

ఆలూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి అన్నారు. శుక్రవారం ఆలూరు పట్టణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి ప్రజలు వచ్చి సమస్యలను విన్నవించుకున్నారు. రహదారులు, పాఠశాల ప్రహరీ నిర్మించాలని, భూ సమస్యలు వివిధ గ్రామాల ప్రజలు వినతులు ఇచ్చారు. వినతి పత్రాలను పరిశీలించి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు పంపుతామని ఆమె తెలిపారు.

సొసైటీ చైర్మన్ ఎంపికపై సంబరాలు

ఆస్పరి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఆస్పరి సొసైటీ చైర్మన్‌గా మెడబోయిన రత్నమ్మ, డైరెక్టర్లుగా మల్లికార్జున, సంజన్నలు ఎంపిక కావడం పట్ల మండలకేంద్రమైన ఆస్పరిలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. శుక్రవారం స్థానిక అంబేడ్కర్ సర్కిల్‌లో బాణసంచా పేల్చి హర్షం వ్యక్తం చేశారు. కృష్ణ యాదవ్, సోమలింగ, కృష్ణమోహన్, శీనప్ప, శేషరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలి

వెల్దుర్తి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): జాతీయ ఉపాధిహామి పథకం కింద చేపట్టిన పండ్ల తోటల పెంపకం నిధులు మంజూరు చేయాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాదిపోగు నవీన్ అన్నారు. శుక్రవారం స్థానిక కార్యాలయ ఆవరణలో రైతులతో కలిసి ఆయన మాట్లాడారు. మండలంలో 545 ఎకరాల్లో దాదాపు 300 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతులు అప్పులుచేసి పండ్ల తోటలను సాగుచేశారు. నిధులు మంజూరు కాక రైతులు ఆర్థికంగా చితికిపోతున్నారన్నారు. రైతులకు వెంటనే నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాముడు, మద్దిలేటి, చిన్న అయ్యన్న, పెద్దరంగడు, రైతులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్.. గొప్ప వరం

ఆదోని, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి సహాయ నిధి ఆదోని నియోజకవర్గ ప్రజల ఆరోగ్య అవసరాలకు ఒక గొప్ప వరంగా నిలుస్తోందని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జి మీనాక్షినాయుడు అన్నారు. శుక్రవారం మీనాక్షినాయుడు స్వగృహంలో 11 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ రూ.4.65 లక్షలు విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మీనాక్షినాయుడు మాట్లాడుతూ ఆదోని నియోజకవర్గ ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక గొప్ప వరమన్నారు. హాస్పిటల్ ఖర్చులకు సంబంధించిన దరఖాస్తులను సీఎంకి పంపిన వెంటనే ఆ మొత్తాన్ని రిలీఫ్ ఫండ్ రూపంలో లబ్ధిదారులకు అందించడం ప్రభుత్వ చిత్తశుద్ధిని చూపిస్తుందని పేర్కొన్నారు. లబ్ధిదారులు తమకు అందిన సహాయం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేతలు ఉమాపతినాయుడు, బసాపురం రామస్వామి, రాష్ట్ర హౌసింగ్ డైరెక్టర్ రామకృష్ణ, మండలాధ్యక్షుడు శివప్ప, మాబాషా పాల్గొన్నారు.

గ్రంథాలయాల సేవలను వినియోగించుకోండి

ఆలూరు రూరల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రతిఒక్కరూ గ్రంథాలయాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ శాఖ అధికారి విజయభాస్కర్, బ్యాంకు మేనేజర్ రామకృష్ణ అన్నారు. శుక్రవారం మొలగవల్లి, ఆలూరులోని గ్రంథాలయాల్లో 58వ గ్రంథాలయ వారోత్సవాలను వారు ప్రారంభించారు. రిటైర్డ్ హెచ్‌ఎం వీరస్వామి, రిటైర్డ్ ఆర్మీ నర్సిరెడ్డి, రామ్మూర్తినాయుడు, ఇన్‌చార్జి హెచ్‌ఎం రాజేంద్ర, పంచాయతీ సూపర్‌వైజర్ రామాంజినేయులు, టీచర్ సామన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదోని అగ్రికల్చర్: విజ్ఞానాన్ని పెంచే భాండాగారాలు గ్రంథాలయాలని నెహ్రూ మెమోరియల్ పురపాలక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫయాజుద్దీన్ అన్నారు. శుక్రవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు స్థానిక గ్రంథాలయం అధికారిని ఆశాజ్యోతి ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. ఫయాజుద్దీన్, సతీష్ పాల్గొని చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు బసవరాజు, సురేష్ పాల్గొన్నారు.

దేవనకొండ: దేవనకొండ గ్రంథాలయంలో 58వ గ్రంథాలయ వారోత్సవాలు వైభవంగా ప్రారంభించారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి వారోత్సవాలలో భాగంగా జ్ఞానసుధ, భారతి పాఠశాలల విద్యార్థులతో ప్రతిజ్ఞ చేశారు. గ్రంథాలయాలు విజ్ఞాన బండగారాలని వాటిని ప్రజలు సద్వినియోగం చేసకొవాలని టీడీపీ నాయకులు మాల బండ్లయ్య, భారతి స్కూల్ హెచ్‌ఎం జగదీష్ లాల్ అన్నారు.శ్రీనివాసులు, సుభాన్, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా దర్బార్‌కు భారీ స్పందన

ఆదోని టౌన్ , నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ఎమ్మెల్యే డా. పార్థసారథి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌కు విశేష స్పందన లభించింది. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వచ్చారు. ప్రజలు తెలియజేసిన సమస్యలపై అప్పటికప్పుడే ఎమ్మెల్యే సంబంధిత అధికారికి ఫోన్ ద్వారా మాట్లాడి, వెంటనే పరిష్కారం చేయాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో జరిగే ప్రజా దర్బార్‌లో ప్రజల వినతులు స్వీకరించి వెంటనే పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకుంటానన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు విట్టా రమేష్, బీజేపీ ఆదోని అసెంబ్లీ కోకన్వీనర్ నాగరాజు గౌడ్, ఉపేంద్ర కుమార్, జనసేన జిల్లా నాయకుడు మల్లప్ప, టీడీపీ జిల్లా నాయకురాలు గుడిసె కృష్ణమ్మ పాల్గొన్నారు.

● ఆదోని నియోజవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టడమే ధ్యేయంగా పని చేస్తున్నానని ఎమ్మెల్యే డా. పార్థసారథి అన్నారు. 35వ వార్డు అమరావతి నగర్‌లో రూ. 11 లక్షల ఖర్చుతో మంజూరు అయిన సిమెంట్ రోడ్డు పనులకు శుక్రవారం ఆయన భూమి పూజ నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ మునిసిపల్ చైర్ పర్సన్ లోకేశ్వరి, కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ, వెల్లాల మధుసూదన్ శర్మ, పరుశురాం, నూర్జహాన్, అశోక్ పాల్గొన్నారు.

రీ సర్వే తప్పులపై ఎమ్మెల్యేకు రైతుల ఘోష

ఆదోని: ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి అధ్యక్షతన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రజాదర్బార్‌లో ఆదోని ప్రాంత రైతులు భూ మస్యలపై తీవ్ర ఆవేదనను వెల్లబుచ్చారు. ఆదోని పట్టణంలోని పద్మశాలినగర్‌లో ఉన్న వంకను కొందరు రెవెన్యూ అధికారులు పట్టాలు చేసి అమ్ముకున్నారని ఫిర్యాదు చేశారు.



ప్రజా దర్బార్‌లో వినతి పత్రాలు ఇస్తున్న ప్రజలు

ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి

ఆదోని ప్రాంత ప్రజల దశాబ్దాల కల అయిన ఆదోనిని జిల్లా కేంద్రంగా ప్రకటించాలనే ప్రధాన డిమాండ్‌ను పెద్దహరివాణం గ్రామానికి చెందిన ఆదినారాయణరెడ్డి, మెడికల్ నాగరాజు, మధు వంటి ప్రముఖులు ఆదోనిని జిల్లా కేంద్రంగానూ, పెద్దహరివాణం గ్రామాన్ని మండలకేంద్రంగానూ ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇచ్చారు. ఈ కీలక అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి తమ చిరకాల ఆకాంక్షను నెరవేర్చాలని వారు ఎమ్మెల్యేను కోరారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. టీడీపీ సీనియర్ నాయకురాలు గుడిసె కృష్ణమ్మ, బీజేపీ సీనియర్ నేతలు విట్టా రమేష్, కునిగిరి నీలకంఠ, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ విజయ్‌కృష్ణ, నాగరాజుగౌడ్ పాల్గొన్నారు.

'ఆర్టీసీకి తీవ్ర నష్టం'

ఆదోని అగ్రికల్చర్ , నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : మహిళలకు ఉచిత బస్సుతో ఆర్‌టీసీ సంస్థకు తీవ్ర నష్టం చేకూర్చిందని ఆర్‌టీసీ ఎస్‌బ్ల్యూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అజీమ్ ఖాన్, సీఐటీయూ అధ్యక్షుడు తిప్పన అన్నారు. శుక్రవారం ఆర్‌టీసీ డిపో వద్ద ఎస్డబ్ల్యూఎఫ్ నాయకులు నిరసన తెలిపారు. ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరారు.

బీజేపీ నాయకుల సంబరాలు

ఆదోని, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి సంచలన విజయం సాధించడంతో ఆ ఉత్సాహం ఆదోని పట్టణంలో పండగ వాతావరణాన్ని సృష్టించింది. శుక్రవారం ఎమ్మెల్యే పార్థసారథి సారథ్యంలో వందలాది మంది కార్యకర్తలు, మద్దతుదారులు భారత్ మాతాకీ జై అనే నినాదాలతో పట్టణాన్ని హోరెత్తించారు. ముఖ్య కూడలి అయిన భీమాస్ కూడలి వద్ద సంబరాలు శిఖర స్థాయికి చేరాయి. బీజేపీ శ్రేణులు, కార్యకర్తలు పట్టలేని ఆనందంతో ర్యాలీ నిర్వహించారు.

ఆదోని టౌన్: బీహార్ రాష్ట్ర ప్రజలలో మోడీపై విశ్వాసం ఏర్పడడంతోనే ఎన్నికలలో అత్యధిక స్థానాలలో ఎన్‌డీఏ అభ్యర్థులను గెలిపంచారని మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్ అన్నారు. మోడీ ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ది వేగంగా జరుగుతుందన్న నమ్మకం ప్రజలలో బలంగా ఏర్పడటంతోనే అధిక స్థానాలలో గెలిపించారని అన్నారు.

పత్తికొండ టౌన్: బీహార్ రాష్ట్రంలో ఎన్‌డీఏ కూటమి అత్యధిక స్థానాల్లో విజయం సాధించడం పట్ల శుక్రవారం పత్తికొండలో బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. బీజేపీ నాయకులు గోవర్ధన్‌నాయుడు, కరణం నరేష్ .పూన మల్లికార్జున, హోసూరు బ్రహ్మయ్య, న్యాయవాదులు నగేష్, భాస్కర్,రామాంజనేయులు, చంద్ర, గోరంట్లప్ప పాల్గొన్నారు.

ఆలూరు: బీహార్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం పట్ల ఆలూరు పట్టణంలో అంబేడ్కర్ కూడలిలో శుక్రవారం రాత్రి బీజేపీ తాలూకా నాయకురాలు గుమ్మనూరు కమలమ్మ ఆధ్వర్యంలో సంబరాలు చేశారు. బాణసంచా కాల్చి స్వీట్లు పంచి పెట్టారు.

సక్రమంగా అమలు చేయండి

మద్దికెర, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాబివృద్ధికి కృషి చేసేందుకు మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్నాయని దీన్ని పక్కగా అమలు చేయాలని బీజేజీ జిల్లా కార్యదర్శి హుశేనప్ప, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ సరేంద్రగౌడు అన్నారు. శుక్రవారం స్థానిక జల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో దుస్తులు, పుస్తకాలతో పాటు కోడిగుడ్లు, జిక్కి, రాగిజావా అన్నం పెడుతున్నారనీ తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందిస్తుందన్నారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.

గేట్ల మరమ్మతులకు ప్రాధాన్యం

● ఏఐసీసీ సమావేశంలో నిర్ణయం

హాలహర్వి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): తుంగభద్ర జలాశయం నుంచి ఈసారి కర్నూలు జిల్లాకు రబీకి సాగునీరు ఇవ్వలమేని తుంగభద్ర బోర్డు అధికారులు తేల్చేశారు. శుక్రవారం జరిగిన తుంగభద్ర బోర్డు ఏఐసీసీ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీ, ఎమ్మెల్సీ సమక్షంలో నిర్ణయించినట్లు బోర్డు అధికారులు తెలిపారు. తుంగభద్ర జలాశయం క్రస్ట్ గేట్లు మరమ్మతుల కోసం టెండర్ల ప్రక్రియ పూర్తి చేశారు. పనులు పూర్తి చేయాలంటే కనీసం ఆరు నెలలు సమయం పడుతుందని భావించిన ఇంజనీర్ నిపుణులు జనవరి 10వ తేదీకే నీటిని నిలిపివేయాలని భావించారు. మూడు రాష్ట్రాల ఒప్పందం మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు బోర్డు సెక్రటరీ ఓ.ఆర్.రెడ్డి పేర్కొన్నారు. గత ఏడాది 19వ క్రస్ట్ గేట్ కొట్టుకుపోవడం వల్ల రైతులు ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో అప్పటి ఇంజనీర్ నిపుణులు కన్హయ్యనాయుడు క్రస్ట్ గేట్‌లను లాక్ చసి రైతుల పంటకు ఊపిరి పోశారు. దీంతో తుంగభద్ర జలాశయం క్రస్ట్ గేట్లు పూర్తిగా మార్చాలని అప్పట్లో నిర్ణయం తీసుకున్నారు. వారి సూచనల మేరకు గేట్లు పూర్తి స్థాయిలో మార్చాలని కర్ణాటక ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం తుంగభద్ర జలాశయంలో 76 టీఎంసీల నీరు నిల్వ ఉన్నప్పటికీ ఖరీఫ్ పంటలకు మాత్రమే సాగునీరు ఇస్తామని, రబీలో సాగునీరు ఇవ్వలేమని స్పష్టత ఇచ్చారు. ఎల్‌ఎల్‌సీ కాలువ కింద ఆయకట్టు రైతులు రెండవ పంట కింద ఎలాంటి పంటలు వేయవద్దంటూ గ్రామాల వారీగా తెలియజేయాలని వెల్లడించారు.

చర్యలు తీసుకోవాలి

పత్తికొండ టౌన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): పందికోన రిజర్వాయర్‌లో అక్రమంగా చేపలు పడుతున్న విక్రయదారులపై చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఈశ్వర్‌రెడ్డి భవన్‌లో ఆయన మాట్లాడుతూ పందికోన రిజర్వాయర్‌లో చేపల టెండర్లు ఈ ఏడాది జూన్ నెలాఖరికి ముగిసినప్పటికీ అదే పాత టెండర్లతోనే చేపల విక్రయాలు జరుపుతున్నారని, దీంతో ప్రభుత్వానికి లక్షలాది రూపాయలు గండి కొడుతున్నాడన్నారు. అక్రమ చేపల విక్రయదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఎం సీనియర్ రంగారెడ్డి, గోపాల్, రవిచంద్ర, దుగ్గన్న, శీను, రంగయ్యలు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలి

దేవనకొండ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ అపాలని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి అన్నారు. మండలంలోని పి.కోటకొండలో కోటి సంతకాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వ విధానాలతో పేద విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షగా మిగులుతుందన్నారు.

రబీకి నీరు లేనట్లే..!

5వ పేజీ తరువాయి

అక్టోబరు అఖరు వరకు 7.823 టీఎంసీలు వాడుకోగా, నవంబరులో 2.33 టీఎంసీలు, డిసెంబరులో 2.143 టీఎంసీలు అవసరం ఉంది. అంటే.. డిసెంబరు ఆఖరు నాటికి ఎల్లెల్సీ వాటా 6.720 టీఎంసీలు మిగులు ఉంది. అలాగే.. కేసీ నీటి వాటా 10 టీఎంసీలకు గాను 7.925 టీఎంసీలు కేటాయించారు. డిసెంబరులో 1.728 టీఎంసీలు వాడుకుంటే 6.197 టీఎంసీలు మిగులు ఉంటుంది. అనంతపురం జిల్లాకు 1.279 టీఎంసీలు అదనంగా వాడుకున్న నీటిని తీసేసినా డిసెంబరు ఆఖరుకు ఎల్లెల్సీ కేసీ వాటా 11.638 టీఎంసీలు మిగులు ఉంటుంది. రబీ సాగునీటికి ఇబ్బంది లేకున్నప్పటికి డ్యాం గేట్లు అమర్చే పనుల వల్ల రబీ పంటను త్యాగం చేయక తప్పదని సాగునీటి నిపుణులు పేర్కొంటున్నారు. ఒకవేళ క్రస్ట్ లెవల్ దిగువ ఎల్లెల్సీ కాలువకు నీటిని విడుదల చేసే అవకాశం ఉన్నా, కర్ణాటక పరిధిలో 135 కిలో మీటర్లు కాలువ ప్రవహిస్తుండంతో కర్ణాటక ఇండెంట్ లేకుండా మన నీటివాటాను తీసుకున్నా ఎగువన జలచౌర్యం వల్ల ఏపీ సరిహద్దుకు చేరడం కష్టమే అంటున్నారు. వేసవిలో తాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా నీటిని సరఫరాకు టీబీపీ బోర్డు ప్రణాళికలు సిద్ధం చేసింది.



ఎల్లెల్సీ కాలువ కింద సాగులో ఉన్న పంటలు

తాగునీటికి ఇబ్బంది లేదు

తుంగభద్ర డ్యాం కొత్త క్రస్ట్‌గేట్లు అమర్చే పనులు మొదలు పెట్టాలంటే క్రస్ట్ లెవల్ కంటే దిగువకు నీరు నిల్వ ఉండాలి. డిసెంబరు నుంచి పనులు మొదలు పెట్టేందుకు బోర్డు ఇంజనీర్లు సన్నాహాలు చేస్తున్నారు. జనవరి 10 వరకు సాగునీరు ఇస్తామని కర్ణాటక ఐసీసీ తీర్మానం మేరకు టీబీపీ బోర్డు నీటి విడుదలపై ప్రణాళిక సిద్ధం చేసింది. వేసవిలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు ఉండవు.



\- బి. బాలచంద్రారెడ్డి, ఎస్ఈ, జలవనరుల శాఖ, కర్నూలు:

● ఏపీ వాటాలో ఆయా కాలువకు కేటాయింపులు, డిసెంబరు ఆఖరుకు వినియోగం, మిగులు (టీఎంసీల్లో)

కాలువ	వాటా	కేటాయింపు	వినియోగం	మిగులు
ఎల్లెల్సీ	24.00	19.019	12.299	6.72
కేసీ కెనాల్	10.00	7.925	1.728	6.197
హెచ్చెల్సీ	32.50	25.755	27.033	1.278 (లోటు)
మొత్తం	66.50	54.90	41.060	11.638

● తుది అంచనా 168 టీఎంసీలు

రాష్ట్రాల వారిగా కేటాయింపులు (టీఎంసీల్లో)

రాష్ట్రం	వాటా	కేటాయింపు
కర్ణాటక	138.990	110.143
ఆంధ్రప్రదేశ్	66.500	52.698
తెలంగాణ	6.510	5.159
మొత్తం	212.000	168.000

మంత్రాలయంలో ముమ్మరంగా తనిఖీలు



వాహనాన్ని తనిఖీ చేస్తున్న సీఐ రామాంజులు, ఎస్ఐలు

మంత్రాలయం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలో మాధవరం సర్కిల్‌లో శుక్రవారం సాయంత్రం సీఐ రామాంజులు, ఎస్ఐలు విజయ్‌కుమార్, శివాంజల్, సిబ్బందితో ముమ్మరంగా తనిఖీలు చేశారు. అనుమానితులు ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఆయా లాడ్జీ యజమానలకు, భక్తులకు, ప్రజలకు మైకుల ద్వారా హెచ్చరికలు జారీచేశారు. తనిఖీలో హెడ్ కానిస్టేబుల్ రాముడు, మల్లికార్జున స్వామి, అంజనేయులు, లక్ష్మీనారాయణ, రమణ, వెంకటేశ్వర్లు రఘు, నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోనెగండ్లలో డెంగీ కేసు నమోదు


ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరం

గోనెగండ్ల, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఓ వ్యక్తికి డెంగీ వ్యాధి సోకింది. కొన్ని రోజులుగా జ్వరం రావడంతో కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరీక్షలు చేయించుకోగా డెంగీ అని తెలిసింది. దాంతో జిల్లా మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసర్ విజయ్‌కుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ కృష్ణుడు గోనెగండ్ల ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీకి వైద్యశిబిరం నిర్వహించి కాలనీలో రక్త పరీక్షలు చేశారు. దోమలు, ఈగలు ప్రబలకుండా మందును పిచికారి చేశారు. విజయ్‌కుమార్ మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు.

నేడు కమ్మ కులస్థుల వనభోజనం

ఎమ్మిగనూరు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): పట్టణం సమీపంలోని ఆదోని రోడ్డులో ఉన్న విశాలగార్డెన్‌లో శనివారం కమ్మ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజన ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు కమ్మసంఘం గౌరవ అధ్యక్షులు మహేంద్రబాబు, అధ్యక్షులు గుంటుపల్లి భాస్కర్ చౌదరి తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ కార్తీక వనభోజన కార్యక్రమంలో భాగంగా వీర వెంకటసత్యనారాయణ స్వామి వ్రతం, ఉసిరి చెట్టుకు పూజాకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకటరావు, ఉమాపతి నాయుడు, చెన్నకేశవ దుర్గాప్రసాద్, వైకుంటం జ్యోతి, భాస్కర్ల చంద్రశేఖర్, అభిరుచి మధు, వైకుంటం మల్లికార్జునలు హాజరవుతున్నట్లు తెలిపారు. ఎమ్మిగనూరు ప్రాంత కమ్మసోదర,సోదరీమణులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో ఉపాధ్యక్షులు తమ్మినేని రవిశేఖర్, పావులూరి నరసింహరావు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

ఎమ్మిగనూరు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఇన్‌చార్జి అధికారి హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ బాలికోన్నత పాఠశాల హెచ్ఎం కృష్ణమూర్తి పండిత్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసినివాళి అర్పించారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే గ్రంథాలయంలో పుస్తకాలను చదవటం అలర్చుకోవాలన్నారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అన్నారు. అనంతరం విద్యార్థులకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శారద, విజయలలిత, శ్రీనివాస్, నీలకంఠలు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సత్రాన్ని పరిశీలించిన అధికారులు

మంత్రాలయం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): రాఘవేంద్ర స్వామి మఠం ఆధ్వర్యంలో ఉన్న ఆర్యవైశ్య సత్రాన్ని కర్నూలు దేవదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు పరిశీలించారు. శుక్రవారం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థుల ఆదేశాల మేరకు మఠం మేనేజర్లు ఎస్కే శ్రీనివాసరావు, సురేష్‌కోణాపూర్, దేవదాయశాఖ అధికారులతో కలిసి విచారణ చేపట్టారు. మంత్రాలయంలో ఉన్న ఆర్యవైశ్య సత్రం ఏ సర్వేనెంబర్, ఎంత విస్తీర్ణంలో ఉందని రికార్డుల ప్రకారంగా పరిశీలించారు. అనంతరం తహసీల్దారు రమాదేవి, మండల సర్వేయర్ అశోక్, వీఆర్‌వో భీమన్నగౌడులతో దేవదాయశాఖ అధికారులు సమావేశమయ్యారు. రెవెన్యూ అధికారులు ఇచ్చిన నివేదికను దేవదాయ శాఖ కమిషనర్‌కు పంపుతామని అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్‌రెడ్డి తెలిపారు.

గోనెగండ్ల ఇన్‌చార్జి సీఐగా చిరంజీవి

గోనెగండ్ల, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): గోనెగండ్ల పోలీస్‌స్టేషన్ ఇన్‌చార్జి సీఐగా ఎమ్మిగనూరు రూరల్ సీఐ చిరంజీవి బాధ్యతలను శుక్రవారం చేపట్టారు. స్థానిక సీఐ విజయభాస్కర్ ఏసీబీకి బదిలీపై వెళ్లారు. దీంతో ఎమ్మిగనూరు సీఐ ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

ఎమ్మిగనూరు రూరల్/పెద్దకడబూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు, పెద్దకడబూరు మండలాల్లో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఆయా పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఎమ్మిగనూరు మండలంలోని సిరాలదొడ్డి, కడిమెట్ల, కడివెళ్ల, రాళ్లదొడ్డి, ఎర్రకోట, మాచ్‌మాన్‌దొడ్డి తదితర గ్రామాల్లోని పాఠశాలల్లో ఆయా ప్రధానోపాధ్యాయులు, విద్యాకమిటీ చైర్మన్లు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అలాగే పెద్దకడబూరు మండలంలోని ఆయా పాఠశాలల్లో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు: పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. విద్యార్థులకు ఆటలపోటీలు, వ్యాసరచన, వక్తృత్వపోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక ఇన్‌చార్జి కాశీం వలి ఆధ్వర్యంలో స్థానిక ఓ ప్రైవేటు పాఠశాలలో జవహర్ లాల్ నెహ్రూ జయంతిని నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి నివాళి అర్పించారు. ఎన్ఎస్‌యూఐ నాయకులు వీరేష్ యాదవ్, భాష్యం పాఠశాల హెచ్ఎం కవిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


నందవరంలో మాట్లాడుతున్న హెచ్ఎం

కౌతాళం: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కౌతాళంలో ప్రతిభ హైస్కూల్ వేడుకలు కరస్పాండెంట్ దూద్‌బాషా ఆధ్వర్యంలో నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి కౌతాళం కెనరా బ్యాంకు మేనేజర్ కరుణాకర్‌తో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. చిన్నారులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. చదువులో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఆర్గనైజరు మైనుద్దీన్, ఉపాధ్యాయులు జయలక్ష్మి, భీమేష్, ఈరన్న ఉన్నారు.

మంత్రాలయం: మండలంలోని ఆయా పాఠశాలల్లో జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి నివాళి అర్పించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంఈవోలు మైనుద్దీన్, రాగన్న హెచ్ఎంలు పాల్గొన్నారు.

నందవరం: మండలంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. స్పెషల్ స్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. చిత్రలేఖన పోటీలను నిర్వహించి బహుమతులు ఇచ్చారు.

కోసిగి: మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కోసిగి బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పరిమళ దేవి, ఉపాధ్యాయులు ఉన్నారు.


కోసిగిలో నెహ్రూ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న హెచ్ఎం, విద్యార్థినులు


మంత్రాలయంలో..


ఎమ్మిగనూరు: విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న హెచ్ఎం

నానో ఎరువులపై అవగాహన ఉండాలి

ఎమ్మిగనూరు రూరల్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): నానో ఎరువులపై రైతులు అవగాహన కలిగి ఉండాలని కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాఘవేంద్రచౌదరి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని బనవాసి కృషి విజ్ఞాన కేంద్రంలో రైతులకు నానో ఎరువులపై అవగాహన కల్పించారు. శాస్త్రవేత్త రాఘవేంద్రచౌదరి మాట్లాడుతూ ప్రస్తుత రబీసీజన్‌లో రైతులు సాగుచేస్తున్న మొక్కజొన్న, మిరప, వేరుశనగ పంటలపై రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏ సమస్య వచ్చినా వెంటనే వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పొందాలన్నారు. ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

డ్రైనేజీలు నిర్మిస్తాం

నందవరం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): డ్రైనేజీలను నిర్మిస్తామని ఎంపీడీవో పుల్లయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దకొత్తిలి గ్రామంలో తాగునీటి పైపులైన్, సీసీ రోడ్డు పనులను ఎంపీడీవో పరిశీలించారు. సచివాలయంలో రికార్డులు తనిఖీ చేశారు. నాగలదిన్నె సచివాలయాన్ని పరిశీలించి ప్రభుత్వ పథకాల అమలు గురించి వివరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు..

ఫిర్యాదుపై విచారణ

నందవరం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని కనకవీడు గ్రామంలో కురవ వెంకటగిరి గ్రీవెన్స్‌లో ఇచ్చిన ఫిర్యాదుకు అధికారులు విచారణ చేపట్టారు. శుక్రవారం గ్రామంలో డివిజన్ పంచాయతీ అధికారి తిమ్మక్క విచారణ చేపట్టారు. బాధితుడు వెంకటగిరితో మాట్లాడి అధికారుల దగ్గర రికార్డులను పరిశీలించారు. సదరు విచారణ రిపోర్టును జిల్లా అధికారులకు నివేదిక పంపిస్తామన్నారు. అనంతరం గ్రామంలో స్వచ్ఛ భారత్ -స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఇంటింటికి చెత్త సేకరణ , ఐవీఆర్ఎస్ కాల్స్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సందీప్, పంచాయతీ కార్యదర్శి రామారావు పాల్గొన్నారు.

మాక్ అసెంబ్లీకి కౌతాళం విద్యార్థిని ఎంపిక


విద్యార్థినిని అభినందిస్తున్న సొసైటీ అధ్యక్షుడు వెంకటపతిరాజు

కౌతాళం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): మాక్ అసెంబ్లీకి కౌతాళం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఉప్పరహాల్ దస్తగిరమ్మ(పదవ తరగతి) ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థిని మాక్ అసెంబ్లీకి ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. కౌతాళం సింగిల్ విండో అధ్యక్షుడు వెంకటపతిరాజు, కౌతాళం గ్రామ అధ్యక్షుడు రాజానందు విద్యార్థినిని అభినందించి మాక్ అసెంబ్లీలో మంత్రాలయం నియోజకవర్గంలో వలసలు, వెనుకబాటుతనం గురించి గళం విప్పాలని సూచించారు. అనంతరం విద్యార్థినిని సన్మానించారు. వీరి వెంట టీడీపీ నాయకులు ఉప్పరహాల్ సుభాన్ ఉన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి

ఎమ్మిగనూరు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ఒంగోలు పట్టణంలో ఈనెల 15,16 తేదీల్లో నిర్వహించనున్న ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ 15వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ, ఫెడరేషన్ నాయకులు రాముడు, ఇస్మాయిల్, నాగరాజులు కోరారు. శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాయలం దగ్గర కార్మికులతో కలిసి మాట్లాడారు. మున్సిపల్ కార్మికుల సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వ పాలకులపై మహాసభల వేదికగా పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. మహాసభలకు మున్సిపల్ కార్మికులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. నాయకులు ఖాజా, మునీంద్ర, సల్మాన్, నబిసాబ్ పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి: ఎమ్మెల్యే


బీవీని సన్మానిస్తున్న నందవరం నాయకులు

నందవరం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): టీడీపీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి సూచించారు. శుక్రవారం పార్టీ మండల కన్వీనర్‌గా కాశీంవలి, మండల ఉపాధ్యక్షుడిగా చిన్నకొత్తిలి బ్రహ్మానందరెడ్డి, మండల అర్గనైజింగ్ కార్యదర్శిగా ముగతి భార్గవ్‌యాదవ్, నాగలదిన్నె ఈరన్న, దావీదు, క్లస్టర్ ఇన్‌చార్జిగా నదికైరవాడి వీరేష్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మండల కమిటీ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏపీ బీసీ కో- అపరేటివ్ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ డీవీ రాముడు, సహకార సంఘం మండల అధ్యక్షుడు ధర్మాపురం గోపాల్ సోమలగూడురు వెంకట్రామిరెడ్డి, జగ్గాపురం నరసింహులు, గట్టాల రంగన్న,, ప్రభుదాసు, సుధీర్, తులసీరామ్‌యాదవ్, బాపురం కంఠ, సత్యారెడ్డి, మిట్టాసోమాపురం వీరేష్ పాల్గొన్నారు.

ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

● ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి
● ముగిసిన విశ్వశాంతి మహాయాగం


హోమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ బీటీ నాయుడు, ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి

ఎమ్మిగనూరు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆకాంక్షించారు. పట్టణంలోని వీవర్స్ కాలనీ మైదానంలో గత నెల 31న శ్రీ కృష్ణ మఠం పీఠాధిపతి జ్యోతి స్వరూపానంద స్వామి ఆధ్వర్యంలో ప్రారంభమైన 87వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం శుక్రవారంతో ముగిసింది. చివరిరోజు స్వామిజీ మహాపరిపూర్ణాహుతి, గురుపూజ, అవబృదస్నానం వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. హోమాల్లో ఎమ్మెల్యే దంపతులతో పాటు ఎమ్మెల్సీ బీటీ నాయుడు, పలువురు టీడీపీ నాయకులు పాల్గొని హోమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే బీవీ, ఎమ్మెల్సీ బీటీ నాయుడులు మాట్లాడుతూ ఎమ్మిగనూరు ప్రాంతంలో లోక కల్యాణం కోసం ఇంత పెద్దఎత్తున మహాయాగాలు నిర్వహించటం ఈ ప్రాంతం చేసుకున్న అదృష్టమన్నారు. విశ్వశాంతి మహాయాగంతో ఎమ్మిగనూరు గడ్డ పులకరించిందన్నారు. మహాయాగం దిగ్విజయంగా జరిగేందుకు సహకరించిన పట్టణ, గ్రామీణ ప్రజలకు, దాతలకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు చంద్రశేఖర్, మాచాని మహేష్, మాచాని శివశంకర్, రామకృష్ణ నాయుడు, గోపాల్, బీజేపీ నాయకులు తోగట నరసింహులు, భక్తులు పాల్గొన్నారు.

● మహాయాగంలో భాగంగా శనివారం, ఆదివారాల్లో యాగశాలలో శ్రీకృష్ణ ఉట్టికొట్టుట, రాధాకృష్ణ శాంతి కల్యాణం మహోత్సవం, రాధాగోవింద పట్టాభిషేకంతో పాటు పలు రకాల పూజా కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

ఘనంగా సహకార వారోత్సవాలు ప్రారంభం


జెండాను ఎగురవేస్తున్న చైర్మన్ విరుపాక్షి రెడ్డి

ఎమ్మిగనూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు మండలం, పట్టణంలో 72వ అఖిల భారత వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మండల పరిధిలోని ఎర్రకోట గ్రామంలో కడిమెట్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ దగ్గర చైర్మన్ కడిమెట్ల విరుపాక్షి రెడ్డి జెండా ఎగురవేశారు. రైతుల సేవలో సహకార సంఘాలు ఉన్నాయని, సంఘాల ద్వారా రైతులకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలు అమలు చేస్తున్నామన్నారు. రైతులు సొసైటీ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలోకి రావాలన్నారు. కార్యక్రమంలో సొసైటీ సీఈవో దత్తాత్రేయ స్వామి, సిబ్బంది వేణు, ఖాజా, రైతులు పాల్గొన్నారు.

● పట్టణంలోని ఎమ్మిగనూరు కో-ఆపరేటివ్ టౌన్‌బ్యాంకు, ఎమ్మిగనూరు పీఏసీఎస్ సొసైటీలో సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. టౌన్‌బ్యాంకులో చైర్మన్ ఉరుకుందయ్య శెట్టి జెండాను ఎగురువేశారు. అలాగే సొసైటీలో చైర్మన్ గౌస్‌పీరా జెండా ఎగురువేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చిరువ్యాపారులు, రైతులకోసం ఏర్పాటు చేసిన బ్యాంకు, సొసైటీ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో టౌన్‌బ్యాంకు డైరెక్టర్లు నరసప్ప, దోమా భీమేష్, ఉప్పరరవి, శాలేమ్, గిరి, నవీన్, నరసింహులు, వాల్మీకి రాజు, సిబ్బంది, సొసైటీ సీఈవో వేణుగోపాలు, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల సంబరాలు

ఎమ్మిగనూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందటంపై పట్టణంలో స్థానిక నాయకులు సంబరాలు జరుపుకున్నారు. సోమప్ప సర్కిల్‌లో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాశీంవలి ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. కాశీం వలి మాట్లాడుతూ తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమ పాలనతోనే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ ఘనవిజయం సాధించారన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు వీరేష్ యాదవ్, నాయకులు షబ్బీర్, కాశీం, ఇక్బాల్, పరమేష్, హుసెన్, షాకీర్, అబ్దుల్ ఖాదర్ పాల్గొన్నారు.


సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు


వాహనదారుల రికార్డులను పరిశీలిస్తున్న సీఐ, ఎస్ఐ

కోసిగి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): వాహనదారులు మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు తప్పవని సీఐ మంజునాథ్, ఎస్ఐ రమేష్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం కోసిగిలోని ఉరుకుంద ఆర్‌సీ వద్ద వాహనాల తనిఖీ చేట్టారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణాలు చేయడం, అలాగే కారు నడిపేవారు సిటు బెల్టు వాడకపోవడం నేరమని తెలిపారు. అలాగే వాహనపత్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో ట్రైనీ ఎస్ఐ ఈశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ నజీర్, కానిస్టేబుల్స్ లక్ష్మినారాయన తదితరులు పాల్గొన్నారు.

రబీకి నీరు లేనట్లే..!

5వ పేజీ తరువాయి

అక్టోబరు అఖరు వరకు 7.823 టీఎంసీలు వాడుకోగా, నవంబరులో 2.33 టీఎంసీలు, డిసెంబరులో 2.143 టీఎంసీలు అవసరం ఉంది. అంటే.. డిసెంబరు ఆఖరు నాటికి ఎల్లెల్సీ వాటా 6.720 టీఎంసీలు మిగులు ఉంది. అలాగే.. కేసీ నీటి వాటా 10 టీఎంసీలకు గాను 7.925 టీఎంసీలు కేటాయించారు. డిసెంబరులో 1.728 టీఎంసీలు వాడుకుంటే 6.197 టీఎంసీలు మిగులు ఉంటుంది. అనంతపురం జిల్లాకు 1.279 టీఎంసీలు అదనంగా వాడుకున్న నీటిని తీసేసినా డిసెంబరు ఆఖరుకు ఎల్లెల్సీ, కేసీ వాటా 11.638 టీఎంసీలు మిగులు ఉంటుంది. రబీ సాగునీటికి ఇబ్బంది లేకున్నప్పటికి డ్యాం గేట్లు అమర్చే పనుల వల్ల రబీ పంటను త్యాగం చేయక తప్పదని సాగునీటి నిపుణులు పేర్కొంటున్నారు. ఒకవేళ క్రస్ట్ లెవల్ దిగువ ఎల్లెల్సీ కాలువకు నీటిని విడుదల చేసే అవకాశం ఉన్నా, కర్ణాటక పరిధిలో 135 కిలో మీటర్లు కాలువ ప్రవహిస్తుండంతో కర్ణాటక ఇండెంట్ లేకుండా మన నీటివాటాను తీసుకున్నా ఎగువన జలచౌర్యం వల్ల ఏపీ సరిహద్దుకు చేరడం కష్టమే అంటున్నారు. వేసవిలో తాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా నీటిని సరఫరాకు టీబీపీ బోర్డు ప్రణాళికలు సిద్ధం చేసింది.


ఎల్లెల్సీ కాలువ కింద సాగులో ఉన్న పంటలు



పెట్టాలంటే క్రస్ట్ లెవల్ కంటే దిగువకు నీరు నిల్వ ఉండాలి. డిసెంబరు నుంచి పనులు మొదలు పెట్టేందుకు బోర్డు ఇంజనీర్లు సన్నాహాలు చేస్తున్నారు. జనవరి 10 వరకు సాగునీరు ఇస్తామని కర్ణాటక ఐసీసీ తీర్మానం మేరకు టీబీపీ బోర్డు నీటి విడుదలపై ప్రణాళిక సిద్ధం చేసింది. వేసవిలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు ఉండవు.

\- బి. బాలచంద్రారెడ్డి, ఎస్ఈ, జలవనరుల శాఖ, కర్నూలు:

తాగునీటికి ఇబ్బంది లేదు

తుంగభద్ర డ్యాం కొత్త క్రస్టగేట్లు అమర్చే పనులు మొదలు

● ఏపీ వాటాలో ఆయా కాలువకు కేటాయింపులు, డిసెంబరు ఆఖరుకు వినియోగం, మిగులు (టీఎంసీల్లో)

కాలువ	వాటా	కేటాయింపు	వినియోగం	మిగులు
ఎల్లెల్సీ	24.00	19.019	12.299	6.72
కేసీ కెనాల్	10.00	7.925	1.728	6.197
హెచ్చెల్సీ	32.50	25.755	27.033	1.278 (లోటు)
మొత్తం	**66.50**	**54.90**	**41.060**	**11.638**

● తుది అంచనా 168 టీఎంసీలు
రాష్ట్రాల వారిగా కేటాయింపులు (టీఎంసీల్లో)

రాష్ట్రం	వాటా	కేటాయింపు
కర్ణాటక	138.990	110.143
ఆంధ్రప్రదేశ్	66.500	52.698
తెలంగాణ	6.510	5.159
మొత్తం	212.000	168.000